TELTEL/2021/81079 ఆంధ్రప్రదేశ్

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

CIRCULATED FROM TELANGANA, ANDHRA PRADESH, TAMIL NADU AND KARNATAKA

## ఏపీలో 94 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

- ఇవాళ్లతో పూర్తి చేసేలా ఏర్పాట్లు




ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కోడ్నేపథ్యంలో ఫించన్ల పంపిణీపై గందరగోళం నెలకొన్న సంగతి తెలిసిందే. వాలంటీర్ల ప్రమేయం ఉండొద్దని ఈసీ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పలుచోట్ల వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. అయితే ఇందుకు ప్రత్యామ్నయంగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం . పింఛన్ల పంపిణీకి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు జరిగిన పింఛన్ల పంపిణీపైశుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

| సోమవారం, ఏప్రిల్ 08, 2024 | AKSHARA VIJETHA Telugu Daily | సంపుటి : 4 | సంచిక : 182 | వెల : రూ. 6.00 | పేజీలు : 06 |
|---|---|---|---|---|---|

# జన సునామీ.. మండుటెండలోనూ...
# బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం



- మండుటెండలోనూ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం
- ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన సీఎం జగన్...
- సార్వత్రిక ఎన్నికల వేళ జన సునామీని సృష్టిస్తున్న వైఎస్సార్సీపీ
- జగన్ కోసం ఏ సంగ్రామానికైనా సిద్ధమంటూ గర్జించిన ప్రజానీకం
- జనజాతరను తలపించిన ప్రకాశం జిల్లాలోని కొనకమెట్ల బహిరంగ సభ
- ఊరూరా పూలవర్షం.. గజమాల తోరణాలతో సీఎంకు ఘన స్వాగతం!
- అభిమాన నేతకు గుమ్మడి కాయలతో దిష్టి తీసిన మహిళలు
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన సీఎం వైఎస్ జగన్
- మేమే స్టార్ క్యాంపెయినర్లం అంటూ హోరెత్తించిన లబ్ధిదారులు

**అక్షర విజేత,అమరావతి:**

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రభంజనం సృష్టిస్తోంది. ప్రకాశం జిల్లాలో ఆదివారం 46 డిగ్రీల మండుటెండలోనూ జన జాతర హోరెత్తింది. ఊరు వాడా ఏకమై తమ అభిమాన నేతకు ఘన స్వాగతం పలకగా.. వేసవి తాపాన్ని లెక్కచేయక చిన్నా, పెద్దా వెంట నడిచింది. కొనకనమిట్ల ఆంక్షన్లో జరిగిన బహిరంగ సభలోనూ తమ అభిమాన నేతను చూసేందుకు జన సంద్రం ఉవ్వెత్తున ఎగిసిపడింది. బాబు మోసాలను ఎండగడుతూ సీఎం జగన్ 'రైతు రుణ మాఫీ చేశాడా? పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేశాడా? ఆడబిడ్డ పుట్టిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా రూ.25 వేలు వేశాడా? ఇంటింటికీ ఉద్యోగం, లేకుంటే నిరుద్యో భృతి ఇచ్చాడా? అర్హులకు మూడు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చాడా? ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టాడా? ఏపీని సింగపూర్ చేశాడా? హోదా తీసుకొచ్చాడా? వీటిల్లో ఒక్కటైనా అమలు చేశాడా? లేదా? అని ప్రశ్నించగానే ప్రజలు లేదు.. లేదు.. అంటూ రెండు చేతులు పైకెత్తి గళమెత్తారు. యుద్ధ నినాదమై గర్జించారు. తనకు ప్రజలే

## చంద్రబాబు దారి అడ్డదారి సీఎం జగన్

- ఇది చంద్రబాబు మార్క్ రాజకీయం..
- అవ్వాతాతలను చంపుతున్న నరహంతకుడు చంద్రబాబు
- చంద్రబాబులో తగ్గని కడుపుమంట..
- చంద్రబాబు చరిత్ర ఎంటో అందరికీ తెలుసు.
- విప్లవాలు మీ బిడ్డ పాలనలో సాగాయి..




**అక్షరవిజేత, ప్రకాశం జిల్లా:**

చంద్రబాబు.. నిమ్మగడ్డ రమేష్ ఈసీకి ఫిర్యాదు చేయించి పెన్షన్లను అడ్డుకున్నారని కొనకనమిట్ల సభ వేదికగా 'ఏల్లో బ్యాచ్' కుట్రలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు దారి అడ్డదారి... పేదల భవిష్యత్తు అడ్డుకునేందుకు మూడు పార్టీలు కలిసి వస్తున్నాయి. ప్రజల ఎజెండాతో మనం.. జెండాలు కట్టి వాళ్లు.. జగన్ కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు

## బీజేపీకి పురందేశ్వరి వెన్నుపోటు!

- పొత్తులో కమలానికి కేటాయించిన అనపర్తి సీటు విషయంలో చంద్రబాబు డ్రామా
- అక్కడ మొదట టీడీపీ అభ్యర్థిని ప్రకటించి ఆ తర్వాత బీజేపీకి కేటాయింపు
- అయినా... బీజేపీ అభ్యర్థితో పోటాపోటీగా టీడీపీ అభ్యర్థి నల్లమిల్లి ప్రచారం
- రాజమండ్రి టీడీపీ పార్లమెంట్ సమావేశానికి సైతం ఆయనకు బాబు ఆహ్వానం
- ఆయనే అక్కడ టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తారంటూ టీడీపీ దొంగాట
- ఈ పరిణామాలను ఏమాత్రం పట్టించుకోని బీజేపీ రాష్ట్ర అధినేత్రి పురందేశ్వరి
- అక్కడ టీడీపీ అభ్యర్థి పోటీలో ఉంటేనే తనకు ప్రయోజనమనే ఆమె మౌనం
- మొదట నుంచి పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరుగుతున్నా
- ఆమె పట్టించుకోకపోవడంపై శ్రేణుల్లో అగ్రహం



**అక్షర విజేత,అమరావతి:**

రాష్ట్రంలో మిత్రపక్షమైన బీజేపీపట్ల తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న తీరు.. ఇందుకు తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యవహారశైలితో కమలనాథులు తీవ్రంగా రగిలిపోతున్నారు. చంద్రబాబు తమ పార్టీని ఇష్టానుసారం ఆడిస్తున్నా ఆమె ఏమాత్రం పట్టించుకోకుండా లోలోపల టీడీపీకి వత్తాసు పలికేలా ప్రేక్షకపాత్ర వహిస్తూ

# నేడు సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఇలా..




- ఉదయం 9 గంటలకు వెంకటాచలంపల్లి ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభం
- వెంకటాచలంపల్లి వద్ద పింఛన్ లబ్దిదారులతో సీఎం ముఖాముఖి
- వినుకొండ అడ్డరోడ్డు వద్ద భోజన విరామం
- వినుకొండలో 3 గంటలకు రోడ్ షో..
- గంటావారిపాలెం వద్ద రాత్రి బస

**అక్షర విజేత,అమరావతి:**

వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 11వ రోజైన సోమవారం (ఏప్రిల్ 8) షెడ్యూల్ను వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం ఆదివారం విడుదల చేశారు.

ఈ యాత్రలో భాగంగా సీఎం వైఎస్ జగన్ అదివారం రాత్రి బస చేసిన వెంకటాచలంపల్లి ప్రాంతం దగ్గర నుంచి సోమవారం ఉదయం 9 గంటలకు బయలుదేరుతారు. ఉదయం 9.30 గంటలకు వెంకటాచలంపల్లి వద్ద సామాజిక పింఛన్ లబ్దిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. జోదనంపాడు, కురిచేడు, చింతల చెరువు మీదుగా వినుకొండ అడరోడు వద్దకు చేరుకొని భోజన విరామం తీసుకుంటారు చీకటిగల పాలెం మీదుగా మధ్యాహ్నం 3 గంటలకు వినుకొండకు చేరుకొని రోడ్ షోలో పాల్గొంటారు. కనమర్లపూడి, శావల్యాపురం మీదుగా గంటావారిపాలెంలో రాత్రి బసకు చేరుకుంటారు.

## జీమెయిల్ యూజర్లకు శుభవార్త




**అక్షర విజేత, ఇంటర్నెట్ డెస్క్:**

ప్రముఖ టెక్ దిగ్గజం జీమెయిల్ యూజర్లకు శుభవార్త చెప్పింది. ఆంధ్రాయిడ్ ఆధారిత ఆంద్రాయిడ్ యూజర్లకు ఏటని జోడిస్తున్నట్లు తెలిపింది. అందుకోసం రిప్లయ్ సజెషన్స్ ఫ్రం జెమిని పేరిట వ్యవహరిస్తున్న ఈ ఫీచర్పై పనిచేస్తుందని, ఈ పీచర్ సాయంతో ఈమెయిల్స్కు రిప్లయి ఇచ్చేలా యూజర్లు వినియోగించుకునే అవకాశం కలగనుంది. గూగుల్ ఇప్పటికే గూగుల్ వన్ ఏఐ ప్రీమియం సబ్ర్ స్క్రిప్షన్ ద్వారా గూగుల్ డ్రైవ్, డాక్స్ వంటి సర్వీస్లో జెమిని అడ్వాన్స్ పవర్డ్ ఏఐ టూల్స్ను అందుబాటులోకి తెచ్చింది. అయితే కంపెనీ ఇప్పుడు తన మొబైల్ జీమెయిల్ అప్లికేషన్లో ఏఐని ఇంటిగ్రేట్ చేసే లక్ష్యంగా అడుగులు వేస్తోంది..

నివేదిక ప్రకారం.. కొత్త ఏఐ ఫీచర్ ఆంద్రాయిడ్ యూజర్లకు అందుబాటులోకి వచ్చిన తర్వాత వచ్చిన మెయిల్స్ను విశ్లేషించడం, సూచనలిస్తుంది. కొన్ని సందర్భాల్లో ఎవరికైనా మెయిల్స్ పంపే సమయంలో అందులో ఉన్న కంటెంట్ సరిగ్గా ఉందా, లేదంటే ఇంకా ఏమైనా జోడించాల్సి ఉ ంటుందా అనే సలహాలు ఇస్తుంది. అవసరమైతే మెయిల్స్లో యూజరు కావాల్సిన కంటెంట్ను ఏఐ అందిస్తుందని నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఫీచర్ ప్రస్తుతం ఎంపిక చేసిన వినియోగదారులకు అందుబాటులో ఉంది. అయితే త్వరలో ప్రపంచవ్యాప్తంగా గూగుల్ వన్ ఏఐ నట్స్కబర్లకు అందుబాటులోకి రానుందని సమాచారం.

# చంద్రబాబు దారి అడ్డదారి సీఎం జగన్

కావు, ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు'' అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు.

**ఇది చంద్రబాబు మార్క్ రాజకీయం..**

"వెన్నుపోట్లు, దగా, మోసం, అబద్దాలు, కుట్రలు చంద్రబాబు మార్క్ రాజకీయం. ఇంటింటికి అందుతున్న సంక్షేమాన్ని కొనసాగించేందుకు మీరంతా సిద్దమా?. మన అడుగులు ముందుకా.. వెనక్కా అని తేల్చే ఎన్నికలివి. చంద్రబాబుకు ఓటేస్తే జగన్ తెచ్చిన పథకాలకు ముగింపే. చంద్రబాబు ఆలోచనలు ఎప్పుడూ పాతాళంలో ఉంటాయి" అని సీఎం జగన్ ధ్వజమెత్తారు.

**అవ్వాతాతలను చంపుతున్న నరహంతకుడు చంద్రబాబు**

"56 నెలలుగా అందుకున్న పెన్షన్లను అర్ధాంతరంగా నిలిపివేయించాడు. అదివారమైనా, సెలవురోజైనా వాలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్లు ఇచ్చేవారు. మండే ఎండలో పేదలను నడిరోడ్డుపై నిలబెట్టాడు. అవ్వాతాతలను చంపుతున్న నరహంతకుడు చంద్రబాబు, వాలంటీర్ వ్యవస్థ చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెత్తించింది. అందుకే వాలంటీర్లు లేకుండా చంద్రబాబు కుట్ర, తన రాజకీయం కోసం పేదల్ని చంపే చంద్రబాబు శాడిస్ట్ కాక ఇంకేంటి? పేదలకు మంచి జరుగుతుంటే చూడలేని వాడే శాడిస్టు" అంటూ చంద్రబాబుపై సీఎం జగన్ నిప్పులు చెరిగారు.

**చంద్రబాబులో తగ్గని కడుపుమంట..**

అవ్వాతాతలను చంపిన చంద్రబాబును శాడిస్టు అనాలి. దళితులను అవమానించని వాడిని శాడిస్టు అనాలా? వద్దా?. మన ప్రభుత్వంలో మంచి జరుగుతోందని గీతాంజలి చెప్పడమే ఆమె చేసిన పాపం, తన మనుషులతో సోషల్ మీడియాలో గీతాంజలిని వేదించి చంపారు.

# బీజేపీకి పురందేశ్వరి వెన్నుపోటు!

బీజేపీకి వెన్నుపోటు పొడిచేలా వ్యవహరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. 2014లోనూ టీడీపీ అధినేత పొత్తు ధర్మాన్ని విస్మరించి తమ పార్టీ పోటీచేసిన పలు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను నిలబెట్టి దొంగదెబ్బ తీశారని వారు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కూడా చంద్రబాబు తన వదినతో కలిసి ఇలాంటి డ్రామానే అడుతున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. అందుకు బలం చేకూర్చేలా వారు అనపర్తి నియోజకవర్గాన్ని ఉదహరిస్తున్నారు. ఎందుకంటే ఈ ఎన్నికల్లో ఆ నియోజకవర్గాన్ని బీజేపీకి కేటాయించినప్పటికీ అక్కడ బీజేపీ, టీడీపీ అభ్యర్థులు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించుకుంటున్నారు. పొత్తులో బీజేపీకి కేటాయించిన స్థానంలో చంద్రబాబు రాజకీయ డ్రామాలు అడుతుంటే, ఆ నియోజకవర్గం ఉన్న రాజమండ్రి లోకసభ స్థానం నుంచి బీజేపీ తరపున పురందేశ్వరి పోటీవేస్తూ కూడా అక్కడి పరిణామాలపై కిమ్మనకుండా ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఇది బీజేపీని వెన్నుపోటు పొడవడమేనని వారు స్పష్టంచేస్తున్నారు. పురందేశ్వరి ప్రేక్షకపాత్ర.. ఇక ఈ సీట్ల విషయంలో చంద్రబాబు అడుతున్న డ్రామాలను బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి ఏమాత్రం పట్టించుకోవడంలేదని కమలనాథుల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. నిజానికి పురందేశ్వరి రాజమండ్రి లోక్సభ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఈ నేపథ్యంలో.. అనపర్తిలో బీజేపీ అభ్యర్థి కన్నా చంద్రబాబు తొలుత ప్రకటించిన టీడీపీ అభ్యర్థి పోటీలో ఉంటే పురందేశ్వరికి అక్కడ ఎక్కువ ఓట్లు పడతాయని వెప్పి టీడీపీ నాయకత్వం ఆమెను ఒప్పించిందని బీజేపీ నేతలు చెబుతున్నారు.

# పాక్‌కు రక్షణమంత్రి స్ట్రాంగ్ వార్నింగ్



న్యూఢిల్లీ: పాకిస్థాన్ లో ఉగ్రవాదుల మిస్టరీ మరణాల వెనుక భారత్ హస్తం ఉందంటూ యూకే మీడియా రాసిన కథనంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. దేశ శాంతిభద్రతలకు విఘూతం కలిగించే ఉగ్రవాదులను ప్రభుత్వం విడిచిపెట్టదని తేల్చిచెప్పారు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ కేంద్రం వైఖరిని స్పష్టం చేశారు. "దేశంలో శాంతికి విఘూతం కలిగించేందుకు ఏ ఉగ్రవాది అయినా ప్రయత్నిస్తే.. తగిన సమాధానం చెప్తాం. ఒకవేళ వారు పాకిస్థాన్‌కు పారిపోయినా వదలం. అక్కడికి వెళ్లి మరీ మట్టుపెడతాం. ప్రధాని మోదీ చెప్పింది అక్షరాలా నిజం. భారత్ శక్తిని పాకిస్థాన్ అర్థం చేసుకోవడం ప్రారంభించింది. అలాగే భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయదు. వారి భూభాగాలను ఆక్రమించేందుకు యత్నించదు. తన పొరుగుదేశాలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరుకుంటుంది. ఎవరైనా అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే మాత్రం ఉపేక్షించదు" అని స్పష్టం చేశారు. బ్రిటన్‌కు చెందిన 'ది గార్డియన్' పత్రిక భారత్‌పై ఇటీవల తీవ్ర ఆరోపణలు చేసింది. 2019లో పుల్వామా ఘటన తర్వాత నుంచి దేశానికి ప్రమాదకరంగా మారుతున్న వ్యక్తులను న్యూదిల్లీ లక్ష్యంగా చేసుకొందని పేర్కొంది. భారత విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థ 'రా' దాదాపు 20 హత్యలు చేసి ఉంటుందని ఆరోపించింది. భారత్, పాక్ ఇంటెలిజెన్స్ అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగానే కథనం రాసినట్లు పేర్కొంది. దీనిపై ఇప్పటికే మన విదేశాంగ శాఖ స్పందించింది. ఇది పూర్తిగా తప్పుడు సమాచారమని, భారత వ్యతిరేక ప్రచారమని పేర్కొంది. ఇతర దేశాల్లో లక్షిత హత్యలు భారత్ ప్రభుత్వ విధానం కాదని పునరుద్ఘాటించింది.

# జన సునామీ.. మండుటెండలోనూ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మారథం

అజెండా అని... జెండాలు జట్టుకట్టిన ప్రతిపక్షాలు బూటకపు హామీలను నమ్ముతారా? అనగానే బాబును నమ్మేది లేదంటూ 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ ధ్వనించిన జననినాదానికి దిక్కులు పిక్కటిల్లాయి. దర్మాన్ని కాపాడుతూ... విశ్వసనీయతకు నీరాజనం పట్టేందుకు, పేదలకు చంద్రబాబు కుట్రలకు మధ్య జరిగే యుద్ధానికి సిద్ధమా? అని పిలుపివ్వగానే.. మేమంతా సిద్ధమే అంటూ అశేష జనవాహిని నినదించింది. సీఎం వైఎస్ జగన్ 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ఆదివారం పదో రోజుకు చేరుకుంది. ప్రకాశం జిల్లాలో సూర్యుడి భగభగలను సైతం ఎదురించి జైత్ర యాత్రలా కొనసాగింది. జువ్విగుంట బస శిబిరం నుంచి ఉదయం 10 గంటలకు యాత్ర ప్రారంభం కాగా.. ఉదయం నుంచే రోడ్లపై జనాలు బారులు తీరారు. అంతకు ముందు తనను కలిసిన కొండెపి, కనిగిరి, కందుకూరు నియోజకవర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు సీఎం జగన్ ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. వేకువ జామునే ఉదయించిన అభిమానం.. జుబ్బిగుంట శిబిరం వద్ద సీఎం జగన్ యాత్ర అప్పటికే వేచి ఉన్న జనవాహినిలో నుంచి రోడ్డుపైకి వచ్చింది. కూతవేటు దూరంలోనే రాజుపాలెంలో ప్రజల నుంచి ఆపూర్వ స్వాగతం లభించింది. భారీ గజమాల తోరణాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ట్రాక్టర్లో బంతిపూలు తరలించి రోడ్డుపై ప్రజలు విరిబాటగా పరిచారు. అనంతరం కొండేపి నియోజకవర్గంలోని కె.అగ్రహారంలో యువత పెద్ద ఎత్తున బాణసంచా కాల్సి జననేత రాకను నలుదిక్కులా చాటి చెప్పారు. ఎండలోనూ సీఎం జగన్ అశేష జనవాహినికి నమస్కరించారు. రాత్రి బస శిబిరం నుంచి 4 కిలో మీటర్ల దూరంలోని కె అగ్రహారానికి యాత్ర చేరుకోవడానికి దాదాపు గంటపైనే సమయం పట్టింది. వేకువ జామునే ఉదయించిన అభిమానం.. జుచ్చిగుంట శిబిరం వద్ద సీఎం జగన్ యాత్ర అప్పటికే వేచి ఉన్న జనవాహినిలో నుంచి రోడ్డుపైకి వచ్చింది. కూతవేటు దూరంలోనే రాజుపాలెంలో ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. భారీ గజమాల తోరణాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ట్రాక్టర్లో బంతిపూలు తరలించి రోడ్డుపై ప్రజలు విరిచటగా పరిచారు. అనంతరం కొండేవి నియోజకవర్గంలోని కె.అగ్రహారంలో యువత పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి జననేత రాకను నలుదిక్కులా చాటి చెప్పారు. ఎండలోనూ సీఎం జగన్ అశేష జనవాహినికి సమస్కరించారు. రాత్రి బస శిబిరం నుంచి 4 కిలో మీటర్ల దూరంలోని కె. అగ్రహారానికి యాత్ర చేరుకోవడానికి దాదాపు గంటపైనే సమయం పట్టింది. షెడ్యూల్లో లేని పాయింట్ల వద్ద కూడా తమ బాధలు చెప్పుకునేందుకు వచ్చిన వృద్ధులు, దివ్యాంగుల, మహిళలను సీఎం జగన్ అప్యాయంగా పలకరిస్తూ నెమ్మదిగా ముందుకు సాగారు. పర్చూరివారిపాలెం, పాలేటి గంగమ్మతల్లి సెంటర్లో రోడ్డుకిరువైపులా మహిళలు పూలవర్షం కురిపించారు. అంతటి ఎండలోనూ బస్సు దిగివచ్చిన సీఎం ఓ దివ్యాంగుడి బాధను విని సమస్య పరిష్కారానికి ఆదేశించారు. రామాపురంలో గ్రామ సచివాలయం. ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లీనిక్స్ సేవలపై సీఎం ప్రజలను ఆరా తీశారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసి ఆశీర్వదించారు. మాస్ క్రౌడ్ పుల్లర్.. సీఎం వైఎస్ జగన్ సభలకు వస్తున్న ఆశేష జనప్రవాహాన్ని చూసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సునామీని సృష్టించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. అందుకే.. జగనన్ను మాస్ క్రౌడ్ పుల్లర్ అభివర్ణిస్తు- న్నారు. కొనకనమిట్ల బహిరంగ సభకు మేము సిద్ధం అంటూ జిల్లా నలుమూలల నుంచి వైఎస్సార్సీపీ అభిమానులు, లబ్దిదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం 11 గంటల కంటే ముందే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభా వేదికకు సమీపంలో రోడ్లపై మహిళలు, యువత సీఎం జగన్ ను అనుకరిస్తూ కనిపించారు. ప్రకాశం జిల్లాలోని కర్నూలు జాతీయ రహదారి పొడవునా అభిమానం కట్టలు తెచ్చుకుంది. సాయంత్రం భోజన విరామ శిబిరం నుంచి 4.20 గంటలకు బయలు వేరిన సీఎం జగన్ 5.05 గంటలకు సభావేదిక వద్దకు చేరుకున్నారు. 5.15 గంటలకు ర్యాంప్ వాక్ చేస్తూ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం 6.20 గంటల వరకు తన ప్రసంగంలో చంద్రబాబు కుట్రలపై నిప్పులు చెరిగారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ప్రజలకు గెలిపించాలని కోరారు. పొద్దు పోయినా... సాయంత్రం 6.30 గంటల తర్వాత బహిరంగ సభ నుంచి బత్తువారి పల్లి, సలకనూతల క్రాస్ మీదుగా పొదిలి చేరుకున్న సీఎంకు అపూర్వ స్వాగతం లభించింది. రాత్రి 7 గంటల సమయంలోనూ ప్రజలు రోడ్లపై జననేత కోసం ఎదురు చూశారు. అనంతరం రాజంపల్లిలో మేళతాళాలు, గజమాల తోరణాలతో సీఎంను ఆహ్వానించారు. అక్కడి ఉంచి దర్శి ఎంట్రన్స్కు చేరుకోవడానికి రాత్రి 9.30 గంటలు దాటింది. దర్శిలో నాయకుల భారీ స్వాగత ఏర్పాట్ల మధ్య తరలివచ్చిన జనసందోహానికి రోడ్ షోలో అభివాదం చేస్తూ సీఎం జగన్ ముందుకు కదిలారు. అనంతరం 10.20 గంటలకు వెంకటాచలం పల్లిలో ఏర్పాటు చేసిన రాత్రి బస శిబిరానికి చేరుకున్నారు. కదంతొక్కిన కనిగిరి.. తలపై రెంగు, టోపీలు ధరించి మహిళలు పెద్ద ఎత్తున సీఎం జగన్ రోడ్ షోకు హాజరయ్యారు. కనిగిరి మెయిన్ రోడ్డుపై సెగలు పుడుతున్నప్పటికీ అభిమానం ఎగిసిపడింది. రెండు గంటలకు ఆశేష జనవాహిని మధ్య సీఎం జగన్ రోడ్ షో చేశారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీశారు. చిన్నారులు, విద్యార్థులతో షేక్ హ్యాండ్స్, సెల్ఫీలు, ఆత్మీయ పలకరింపులతో సీఎం జగన్ ముందుకు సాగారు. 2.30 గంటలకు నందెలమరెళ్లకి చేరుకున్న సీఎంకు ప్రజలు స్వాగతం పలికారు. మావయ్యా.. జగన్ మామయ్యా.. సీఎం జగన్ బస్సుయాత్ర ప్రకాశం జిల్లా కనిగిరిలోకి ప్రవేశించింది. చింతలపాలెం ఎస్సీ కాలనీ వద్ద రోడ్డుకు దూరంగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు నిలబడి ఉన్నారు. అంతలో ఓ బాలుడు 'మావయ్యా.. జగన్ మామయ్యా'.. అంటూ కేకలు వేస్తూ ముందుకు రాగా రోప్ పార్టీ అతన్ని అడ్డుకున్నారు. గమనించిన జగన్ వెళ్తున్న బస్సును ఆపి కిందకు దిగారు. ఆ బాలున్ని దగ్గరకు తీసుకుని ముద్దాడి ఆత్మీయతపంచారు. అక్కడే ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు పరిగెత్తుకుని జగన్ దగ్గరకు వెళ్లారు. వారందరినీ దగ్గరకు తీసుకొని ఆప్మాయతను చాటారు. చిన్న పిల్లలను తల్లుల చేతిలోంచి తీసుకొని.. ఎత్తుకుని లాలించారు. దీంతో కాలనీవాసుల్లో అంతులేని ఆనందం నెలకొంది. కనిగిరి రూరల్ ఏపీలో సీఎం వైఎస్ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ ఆయన అభిమానులు పాదయాత్ర చేశారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం నుంచి భద్రాచలం రామాలయానికి ఆదివారం పాదయాత్రగా వెళ్లారు.

మొదట రెడ్డిపాలెం రామాలయంలో, ఆ తర్వాత భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలే ఆయనకు శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. ఏపీలోని పురుషోత్తపట్నం ఎంపీటీస్ క్కడి ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా పాదయాత్రలో పాల్గొన్నారు.


# ఊసరవెల్లి.. షర్మిలను సీఎం జగన్పై ప్రయోగించిన కుటిలనేత

- వైఎస్ జగన్ ను ఒంటరిగా ఎదుర్కోలేక కూటమిపేరుతో చంద్రబాబు ఎత్తుగడ
- షర్మిలను సీఎం జగన్పై ప్రయోగించిన కుటిలనేత
- దానివల్ల ఆశించిన ఫలితం లేక ఇప్పుడు సరికొత్త ప్రచారం
- వైఎస్సార్సీపీ వ్యతిరేక ఓట్లు చీల్చడానికే షర్మిల నాటకాలు ఆడుతున్నట్టు ఆరోపణ



అధికారంకోసం అడ్డదారులు తొక్కడం ... అవసరమైతే అడ్డు తొలగించుకునేందుకు కూడా వెనుకాడకపోవడం... రోజుకో ఎత్తుగడతో నాలుక మడతేసేయడం... బద్ద శత్రువులతోనైనా ఇట్టే జతకట్టేయడం... మరో అడుగు ముందుకేసి ఏకంగా కుటుంబాల్ని చీల్చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఎంతటి వ్యక్తులనైనా బోల్తాకొట్టించగల సమర్థుడాయన. ఇప్పుడు రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేక అన్ని పార్టీలను ఏకం చేసేందుకు నానా పాట్లు అంతేనా...మరో అడుగు ముందుకేసి ఆయన సోదరినే పావుగా వాడుకున్నాడు. అదీ అశించిన ఫలితం ఇవ్వకపోవడంతో ఏకంగా అన్నా... చెల్లెల్లిద్దరూ కలసి నాటక మాడుతున్నారంటూ కొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అధికారంకోసం ఎంతకైనా తెగించగలిగిన టీడీపీ అధినేత చంద్రబాబు అనుసరిస్తున్న తీరును జనం సైతం ఛీకొడుతున్నారు. సాక్షి, అమరావతి: రాజకీయంలో ఎలాంటి కుట్రలకైనా వెరచకూడదనీ.. అబద్దాలు అలవోకగా ఆడేయొచ్చని.. ఎలాంటి విషయాన్నైనా తనకు అనుకూలంగా మలచుకోవచ్చని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ను ఎదుర్కొనేందుకు అన్ని అస్త్రాలను ఎక్కుపెట్టారు. ఘోర పరాజయం నుంచి తప్పించుకుని, రాజకీయంగా ఉనికి చాటుకోవడానికి చివరి ప్రయత్నంగా మహానేత వైఎస్ కుటుంబాన్ని చీల్చి సీఎం జగన్పై సోదరి షర్మిలను ప్రయోగించారు. సోదరికే న్యాయం చేయలేని వాడు రాష్ట్రానికి ఏం చేయగలరని ఇన్నాళ్లూ ఆరోపిస్తూ వచ్చిన చంద్రబాబే.. ఆమెకు జనస్పందన లభించకపోవడం, తాను అనుకున్న ప్రయోజనాలు లభించే అవకాశాలు కన్పించకపోవడంతో మరోసారి మాట మార్చారు. శనివారం పెదకూరపాడులో నిర్వహించిన ప్రజాగళం సభలో తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయని ఆరోపించారు. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పిందని.. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారని ఇప్పుడు కొత్తగా ప్రశ్నించాడు. అంతేగాడు... పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓటు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోందంటూ ఆరోపించారు. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని నాటకం ఆడుతున్నారని మరో ప్రచారానికి దిగారు. దీనిని బట్టి ఆయన రంగులు మార్చడంలో ఊసరవెల్లికి కూడా మించిపోతారని రాజకీయ విశ్లేషకులు వ్యంగోక్తులు విసురుతున్నారు. పావులా మారిన షర్మిల తెలంగాణలో 2021 జూలై 8న వైఎస్సార్సీపీని షర్మిల స్థాపించారు. తన బతుకైనా చావైనా తెలంగాణలోనేని ఆమె అప్పట్లో ప్రతిజా చేశారు. కానీ.. గతేడాది చివర్లో తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయకుండా అస్త్రసన్యాసం చేసి కాంగ్రెసు మద్దతు ప్రకటించారు. దీని వెనుక చంద్రబాబు హస్తం ఉందన్నది జగమెరిగిన సత్యం, ఇందుకోసం కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్ బెంగళూరు విమానాశ్రయం సాక్షిగా మంతనాలు జరిపి ఏపీలో కాంగ్రెస్ పగ్గాలు షర్మిలకు కట్టబెట్టేందుకు ప్రణాళిక రచించారు. బీజేపీలోని తన ఏజెంట్, ప్రస్తుతం అనకాపల్లి లోక్సభ స్థానం బీజేపీ అభ్యర్థి అయిన సీఎం రమేష్ ద్వారా కాంగ్రెస్కు ఇం'ధనం' చేకూర్చి... తన శిష్యుడు, తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి ద్వారా కథ మొత్తం పావులా మారిన షర్మిల తెలంగాణలో 2021 జూలై 8న వైఎస్సార్సీపీని షర్మిల స్థాపించారు. తన బతుకైనా చావైనా తెలంగాణలోనేని ఆమె అప్పట్లో ప్రతిజా చేశారు. కానీ.. గతేడాది చివర్లో తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయకుండా అస్త్రసన్యాసం చేసి కాంగ్రెస్కు మద్దతు ప్రకటించారు. దీని వెనుక చంద్రబాబు వాస్తం ఉందన్నది జగమెరిగిన సత్యం. ఇందుకోసం కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్ బెంగళూరు విమానాశ్రయం సాక్షిగా మంతనాలు జరిపి ఏపీలో కాంగ్రెస్ పగ్గాలు షర్మిలకు కట్టబెట్టేందుకు ప్రణాళిక రచించారు. బీజేపీలోని తన ఏజెంట్. ప్రస్తుతం అనకాపల్లి లోక్సభ స్థానం బీజేపీ అభ్యర్థి అయిన సీఎం రమేష్ ద్వారా కాంగ్రెస్కు ఇం'ధనం' చేకూర్చ్.. తన శిష్యుడు, తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి ద్వారా కథ మొత్తం నడిపించారు. షర్మిల కాంగ్రెస్లో చేరేందుకు ఢిల్లీ వెళ్లినప్పుడు.. పీసీసీ చీఫ్ పదవి దక్కించుకున్నాక ఢిల్లీ, కడప తదితర ప్రాంతాల్లో పర్యటించినప్పుడు సీఎం రమేష్ స్పెషల్ ఫైట్లలోనే ప్రయాణించారు. ఇప్పటికీ సీఎం రమేష్ స్పెషల్ ఫ్లైట్లో షర్మిల ప్రయాణాలు చేస్తుంటే.. ఆమె భర్త అనీల్ టీడీపీ నేతలు బీటెక్ రవి, దేవగుడి నారాయణరెడ్డి తదితరులతో సమావేశమవుతున్నారు. షర్మిలను సీఎం జగన్పై ఉసిగొలిపి... ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓట్లను చీల్చడం ద్వారా రాజకీయ ఉనికి చాటుకోవాలన్నది చంద్రబాబు ఎత్తుగడ. ఆ ప్రయోగం విఫలమై ఇప్పుడు కొత్త పాచిక చంద్రబాబు, ఎల్లో పత్రికలు సీఎం జగన్పై చిమ్ముతున్న విషాన్నే పీసీసీ చీఫ్ గా భాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి షర్మిల చేత వల్లెవేయించారు. మరో అడుగు ముందుకేసి కడప లోక్సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా షర్మిల బరిలో నిలిచేలా చక్రం తిప్పారు. షర్మిలకు తోడుగా వివేకా కూతరు సునీతను రంగంలోకి దించారు. వారిద్దరి ద్వారా వివేకా హత్యపై దుష్ప్రచారం చేయించి.. దాన్ని అస్త్రంగా మార్చుకుని లబ్ది పొందాలన్నది చంద్రబాబు పాచిక, కానీ.. వివేకానందరెడ్డి రెండో వివాహం చేసుకోవడంతో కుటుంబంలో తలెత్తిన ఆస్తి వివాదాలే ఆయన హత్యకు దారితీశాయని ఉమ్మడి కడప జిల్లా ప్రజలు బలంగా నమ్ముతున్నందున కడప లోక్సభ స్థానం పరిధిలో షర్మిల చేస్తున్న బస్సు యాత్రకు ప్రజాస్పందన కన్పించలేదు. తాను అనుకున్న ప్రయోజనం లభించకపోవడంతో చంద్రబాబు తన నిజస్వరూపాన్ని మరో సారి బయటపెట్టుకున్నారు. ఇప్పుడు షర్మిలపైనా నిందలు మొదలు పెట్టేశారు. వారిద్దరూ కలసి ఎనీటయే ఓట్లు చీల్చేందుకు కుట్ర పన్నుతున్నారంటూ కొత్త పల్లవి ఎత్తుకుని తన సహజ నైజాన్ని చాటుకుంటున్నారు.. అధికారంకోసం జిత్తులమారి ఎత్తులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99% అమలు చేసి.. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే.. మరోవైపు అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం జగన్ రాబోయే ఎన్నికల్లోనూ ప్రభంజనం సృష్టించడం ఖాయమని దాదాపు అన్ని సర్వేల్లోనూ స్పష్టమైంది. అలాంటి వ్యక్తిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ములేని చంద్రబాబు జనసేన, బీజేపీతో జతకలిశారు: మరో వైపు వివేకానందరెడ్డి కూతురు సునీతను చేరదీశారు. వివేకా హత్యపై సునీతతో దుష్ప్రచారం చేయిస్తూ.. రాజకీయంగా లబ్ధి పొందాలని భావించారు. అంతేగాకుండా జగన్ సోదరి షర్మిలను వాడుకునేందుకు కొత్త ప్రణాళికను అమలు పర్చారు.

## భారత్‌పై యూఎన్ఓ జనరల్ అసెంబ్లీ చీఫ్ ప్రశంసలు




భారత్‌పై ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డేనిస్ ఫ్రాన్సిస్ ప్రశంసల వర్షం కురిపించారు. పేదరిక నిర్మూలన, కోట్లాది మంది ప్రజలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం చేయడంలో భారత్ పనితీరు అద్భుతమని కొనియాడారు. డిజిటలైజేషన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుందని తెలిపారు. ఉన్న చోట నుంచే చెల్లింపులు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. దీంతో ప్రపంచ వేదికపై భారత పోటీతత్వం పెరుగుతోందని ప్రశంసించారు.

## భార్య గర్భవతి అని మరదలు కావాలన్నాడు.. చివరకి?



ఉత్తరప్రదేశ్ లోని ఫిరోజాబాద్‌లో షాకింగ్ ఘటన జరిగింది. ఓ యువతి యువకుడితో స్నేహం చేసి..ప్రేమలో పడింది. వారిద్దరూ కోర్టులో పెళ్లి చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత ఆమె గర్భవతి అయింది. భార్య గర్భవతి కావడంతో భర్త ఆమెను దూరం పెట్టాడు. ఆ తర్వాత ఓ రోజు భార్యతో మాట్లాడుతూ.. తన చెల్లెలి (మరదలు)తో శారీరక సంబంధం పెట్టుకుంటానని, అప్పుడే నిన్ను భార్యగా స్వీకరిస్తానని షరతు పెట్టాడు. భార్య ఒప్పుకోలేదని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పారిపోయాడు. దీంతో భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## వాలంటీర్లు ఎందుకు రాజీనామా చేస్తున్నారు?



## సినిమాల్లో వేషం కోసం వెళ్తే ఆడాళ్ల బట్టలు ఉతికించారు.. రాఘవేంద్రరావు




సినిమాల్లో హీరో హీరోయిన్లు, ఇతర నటీనటుల కథలు.. వారి వ్యధలను చూస్తుంటాం కానీ.. రియల్ లైఫ్‌లో అంతకుమించిన కష్టాలే ఉంటాయి. ఒక్కొక్కరిదీ ఒక్కో కష్టం.. మెగాస్టార్ చిరంజీవి లాంటి సూపర్ స్టార్‌లనే దారుణంగా అవమానించారు కెరియర్ ప్రారంభంలో. ఇక సామాన్య నటీనటులకు ఇలాంటి అవమానాలు కోకొల్లలు.

సినిమాలపై ఉన్న పిచ్చి ఇష్టంతో 17 ఏళ్ల వయసులో గుడివాడ నుంచి చెన్నై పారిపోయిన నటుడు విజయ్ కొలగాని. ఈయన ఎవరో కాదు.. హీరోయిన్స్ రవళి, హరితలకు స్వయానా అన్న. అనేక సినిమాలతో పాటు.. సీరియల్స్‌లో నటించిన విజయ కొలగాని ఇండస్ట్రీలో తాను ఎలాంటి పరిస్థితుల్ని ఫేస్ చేశారో చెప్పుకొచ్చారు. "వేషాల కోసం చెన్నైలో స్టుడియోల చుట్టూ తిరిగేవాడ్ని. ఆర్టిస్ట్‌ల ఇళ్లకి కూడా పోయేవాడిని. సినిమా ఆఫీస్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయో కనుక్కుని మరీ వెళ్లేవాడ్ని. ఒక్కరుకాకపోతే ఒక్కరైనా వేషం ఇస్తారేమో అని డైరెక్టర్లు, ప్రొడ్యుసర్ల కోసం చాలా ట్రై చేశా. ఇలా ఓసారి దర్శకేంద్రుడు రాఘవేంద్రారావు దగ్గరకు కూడా వెళ్లాను. అప్పటికే చాలామంది ఆయన కోసం వెయిట్ చేస్తున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా రంప ఎర్రం పాలెంలో వాలీబాల్ టోర్నమెంట్

**అక్షర విజేత, గోకవరం:**
గోకవరం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మండలంలోని రంప ఎర్రం పాలెం గ్రామంలో నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహ కమిటీ మాట్లాడుతూ గోకవరం కోరుకొండ సీతానగరం రాజానగరం తదితర మండలాల్లో ఉన్న వాలీబాల్ క్రీడాకారులందరూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చు అని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు టీం ఒక్కడికి ఎనిమిది వందల రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని, ప్రథమ ద్వితీయ శ్రేణి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అలాగే ప్రథమ బహుమతిగా 10,000/ - పది వేల రూపాయలు నగదు ద్వితీయ బహుమతిగా 6000/ - ఆరు వేల రూపాయలు నగదు తో పాటు ట్రోఫీ మరియు మెడల్ ఇవ్వడం జరుగుతుంది అని వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు దుమ్మల శ్రీకాంత్, కొండేపూడి విద్యాసాగర్, మట్ల గంగాధర్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే




క్రీడాకారులు ఈనెల తొమ్మిదో తేదీ చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని. పదో తేదీన టోర్నమెంట్ నిర్వహణకు డ్రా తీయడం జరుగుతుందని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 9515353252....9989714390....9505354744 నెంబర్ లలో సంప్రదించాలని నిర్వాహ కమిటీ సభ్యులు కోరారు.

# మరోసారి అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే...

**- సంక్షేమం, అభివృద్ధి అమలు చేసి ఓటు అడుగుతున్నాం...**
**- వైసీపీలో భారీగా చేరిన 39 వ వార్డు టిడిపి, జనసేన శ్రేణులు**



**- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**

**అక్షరవిజేత,భీమవరం:**
రాబోయే ఎన్నికలలో మరోసారి వైసీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. పట్టణంలోని 39 వ వార్డుకు చెందిన జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు ఆదివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలు మేరకు సంక్షేమాన్ని అభివృద్ధిని చేయడం జరిగిందన్నారు. అందుకే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి ఓటు అడుగుతున్నామని ప్రజలు కూడా మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని ఎదురు చూస్తున్నారని అన్నారు. ముఖ్యంగా భీమవరం నియోజకవర్గంలో గత 58 నెలలుగా తాను చేసిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. తాను కరోనా సమయంలో కూడా ప్రజలకు అండగా ఉన్నానని వెల్లడించారు. అయితే కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల ముందుకు వచ్చేవారిని ప్రజలు నమ్మవద్దన్నారు. భీమవరం నియోజకవర్గంలో ప్రజలంతా అభివృద్ధి సంక్షేమానికి పట్టం కడుతూ తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో పాలిపి ధర్మరావు, ఓలేటి అగ్గిరాజు, పి రంగా, పాలిపీ లక్ష్మణ్, ఓలేటి బాలు, తిరుమాని దినేష్, కొల్లాటి శ్రీను, పాలిపీ వెంకన్న, సంకు కోటేశ్వరరావు, పాలిపి లీల ప్రసాద్, పి దుర్గారావు, ఎస్ శ్రీను, కే అప్పారావు, పి రాంబాబు, ఓలేటి ధనలక్ష్మి, కొల్లాటి గంగ, మాలడి ధనవతి, పాలిపి ధనమ్మ, కొప్పనాతి కొండమ్మ, పాలిపి లక్ష్మి, కే మంగమ్మ, సంఘాని సత్యవతి, ఎం లక్ష్మి, పాలిపి పెద్దింట్లు, బి మణి, కే దుర్గా, కర్రీ లక్ష్మి, తిరుమాని నాగమణి, కొల్లాటి గంగ, దిద్దే నాగమణి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి ప్రసాద్, కోయ శ్రీ రామమూర్తి, డెక్కల మాణిక్యాలరావు, పిల్లి ముసలయ్య, బొడ్డు దానయ్య, సువ్వాడ ఏసు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేశారు....!


**- చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయి...**
**- మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ వస్తేనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం...**
**- వైసీపీలో చేరిన టిడిపి జనసేన, నాయకులు**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్,**





**అక్షరవిజేత ,భీమవరం:**
రాష్ట్రంలో పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేశారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం యనమదుర్రుగ్రామంలోశనివారంరాత్రిజరిగినపార్టీనాయకులు కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నవరత్న పథకాలను అమలు చేశారని అన్నారు. ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు లక్ష నుండి ఐదు లక్షల వరకు మేలు జరిగే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. కుల మత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని వెల్లడించారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వస్తే మాత్రం ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు గాని, అభివృద్ధి గాని ముందుకు వెళ్ళవని వాటిని నిలిపివేస్తారని పేర్కొన్నారు. 2014 ఎన్నికలలో 600 పైగానే హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, పైగా ఆయనకు ప్రజలకు సంక్షేమం జరిగితే నచ్చదని, కాబట్టి ప్రజలు చంద్రబాబు ఆయన కూటమి పట్ల అప్రమత్తంగా ఉండి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. అదే మాదిరిగా భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న తనను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి పనిచేస్తున్నాయని అన్నారు. ఇన్ డైరెక్ట్ గా కాంగ్రెస్ పార్టీ కూడా ఆ కూటమితో కలిసి పనిచేస్తుందని అన్నారు. కాబట్టి ప్రజలు మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుని మరిన్ని సంక్షేమ పథకాలను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూరబత్తుల రామమూర్తి, తిరుమల విజయరామ్, పనసకర్ల మురళీకృష్ణ, పంపన సతీష్, చందు నాని, బద్దా శాంతారామ్, చిలకపాటి ప్రకాష్, చింతపల్లి లాజరు, గుబ్బల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పీటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జేఏసీ కన్వీనర్ కోమటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కేతా రాము, కుడిపూడి బెనర్జీ, జోగి రామకృష్ణ, గుత్తుల శ్రీను, గుత్తుల సత్యనారాయణ, కౌరు సతీష్, మట్టా ఇశ్రాయేలు, మట్టా కృష్ణమూర్తి తదితరులున్నారు.

## సైబర్ క్రైమ్‌కు 'ఫ్యామిలీ స్టార్' బృందం ఫిర్యాదు




'ఫ్యామిలీ స్టార్' మూవీ టీం సైబర్ క్రైమ్ పోలీసుల్ని ఆశ్రయించింది. తమ సినిమాపై ఉద్దేశపూర్వకంగా నెట్టింట తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని, సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరింది. సినిమాపై నెగటివ్ ట్రోలింగ్‌కు సంబంధించిన ఆధారాలను కూడా వారికి సమర్పించినట్లు సమాచారం. మరోవైపు సినిమా నిర్మాత దిల్ రాజు సైతం ప్రెస్‌మీట్‌లో ఇదే విషయంపై ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

## ఉగాది రోజు పంచాంగ శ్రవణం ఎందుకు చేస్తారు?



తెలుగు నూతన సంవత్సరంగా పిలచే ఉగాది పండుగ వచ్చేస్తోంది. ఈ ఏడాది ఎలా ఉండబోతుందో తెలుసుకునేందుకు ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణం వింటుంటారు. శ్రీమహావిష్ణువు అయిన కాల పురుషుడిని గౌరవించేందుకు పంచాంగ శ్రవణం చేస్తారని పండితులు చెబుతుంటారు. అలాగే రాబోయే సంవత్సరంలో సాగే ధరవలు, వర్షపాతములు, సుఖ దు:ఖాలు మొదలైనవి తెలుసుకోవటం కోసం పంచాగ శ్రవణం చేస్తారు.

## మదర్సాల చట్టాన్ని ఎలా కొట్టివేస్తారు ?

న్యూఢిల్లీ : మదర్సాల నిర్వహణకు సంబంధించిన 20 ఏళ్ళ నాటి ఉత్తరప్రదేశ్ చట్టాన్ని కొట్టివేస్తూ, అందులోని విద్యార్థులను రెగ్యులర్ పాఠశాలలకు బదిలీ చేయాలని ఆదేశిస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై సుప్రీం కోర్టు శుక్రవారం స్టే ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 22న అలహాబాద్ హైకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును అమల్జేసితీరుతామని యుపిలోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వ బిజెపి ప్రభుత్వం పేర్కొంది. దశాబ్దాలుగా నిర్వహిస్తున్న మదర్సాలను ఎత్తివేస్తే వేలాది మంది ఉపాధ్యాయులు వీధులపాలవుతారని, లక్షలాది మంది విద్యార్థులపై ప్రభావం పడుతుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై సుప్రీంకోర్టుకు చేరడంతో హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధిస్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2004 నాటి ఉత్తరప్రదేశ్ మదర్సా విద్యా బోర్డు చట్టాన్ని పునరుద్ధరించేందుకు తాము పోరాడతామని యుపి ప్రభుత్వం చెప్పింది. అయితే, ఈ చట్టం లౌకికవాద సూత్రాలకు ముప్పుగా మారిందని, రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోందని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీపడింది. 'మతం, మత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వానికి విస్తృతంగా చిక్కులు తెచ్చిపెట్టే చట్టానికి మీరు ఎలా మద్దతిస్తున్నారు? ఇదే అసలైన మౌలిక ప్రశ్న." అంటూ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టులో ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ మాట్లాడుతూ, మదర్సాల్లో బోధనా కోర్సుల్లో గణితం, సైన్స్, సామాజిక శాస్త్రం వంటి సబ్జెక్టుల ప్రమేయం వుండదని, సెక్యులర్ సబ్జెక్టులను చదవడమనేది పూర్తిగా మన ఇష్టమని చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ లాజిక్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిప్పికొట్టింది.

## మోదీ అబద్ధాలతో ప్రజలు విసిగిపోయారు: జైరాం రమేశ్



పదేళ్లుగా ఎలాంటి హామీలూ నెరవేర్చని ప్రధాని మోదీ.. ఇప్పుడు కాంగ్రెస్ మేనిఫెస్టోపై విమర్శలు చేస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ మండిపడ్డారు. మోదీ అబద్ధాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. జూన్ 4 తర్వాత ఆయన లాంగ్ లీవ్ తీసుకోవాల్సి ఉంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 'పాంచ్ న్యాయ్ పచీస్ గ్యారంటీ' ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తించిందని పేర్కొన్నారు.

అక్షర విజేత

సోమవారం, ఏప్రిల్ 08, 2024

## నూతన డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**అక్షర విజేత, గోకవరం:**
తూర్పుగోదావరి జిల్లా నూతన డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం రాజమండ్రిలో కాతేరు వెంకటాద్రి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘ అధ్యక్షులు రత్నం , కార్యదర్శి కరుణకుమార గుప్త , మరియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు బలభద్ర వెంకటరాజు , తటవర్తి కృష్ణమూర్తి ప్రక్క జిల్లాలు అయిన కాకినాడ, కోనసీమ జిల్లాల నాయకులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు గా శ్రీ రాయవరపు శ్రీనివాసరావు, కార్యదర్శి గా శ్రీ పిండి గణపతి , కోశాధికారి గా కొండేటి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు గా శ్రీనివాస కళ్యాణ చక్రవర్తి , కార్యవర్గ సభ్యులు గా శ్రీ కందుల సత్యనారాయణ , శ్రీ త్రినాధ్ గుప్త గ, శ్రీ తాడేపల్లి రాజేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్క్రమానికి తూర్పు గోదావరి జిల్లా లోని వివిధ మండలాల నుండి కెమిస్ట్ లు భారీ సంఖ్యలో హాజరు అయ్యారు.

## ఒలింపియాడ్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డు గ్రహీత రామకృష్ణ మాస్టార్




**అక్షర విజేత,పల్నాడు బ్యూరో:**
ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో గుంటూరులో వెంకటేశ్వర విజ్ఞాన మందిరం 10వ అభ్యాసం లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్త రవి కుమార్, సుప్రీంకోర్టు ఫస్ట్ క్లాస్ లాయర్ వరప్రసాద్ చేతుల మీదుగా వరుసగా రెండవసారి ఒలంపియాడ్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఎంపికైన పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో వివేకానంద పబ్లిక్ స్కూలు డైరెక్టర్ రామకృష్ణ మాస్టారు ను దుస్సేలవా, మూమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు ప్రతిభా పరీక్ష అయినటువంటి ఆర్ ఎం ఎం రామానుజన్ మాథ్స్ మహోత్సవం,ఏ మాట్ ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ, టి ఇట్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లలో స్టేట్ ర్యాంకులు మొదటి 10లోపు దాదాపు 40 మంది పిల్లలకు పైగా ర్యాంకులు వచ్చిన విషయం విధితమే కావున ఒలంపియాడ్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రెండవసారి కూడా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాస్టర్ ను పలువురు ప్రముఖులు అభినందించారు.

## బిజెపి ఎన్నికల కార్యాలయంలో సమావేశం

**– ముఖ్యఅతిథిగా ఏపీ ఎలక్షన్ కోఆర్డినేటర్ సిద్ధార్థ్ నాథ్ సింగ్**



**అక్షరవిజేత,భీమవరం:**
పశ్చిమగోదావరి జిల్లా భీమవరం బిజెపి ఎన్నికల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎలక్షన్ కోఆర్డినేటర్ సిద్ధార్థ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను పేరు మార్చి తన పథకాలుగా చెప్పుకుని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశాడని, కేంద్రం ఇచ్చిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని పూర్తిగా వినియోగించుకోకుండా నీరుపేదలకు అన్యాయం చేశారని, ఈ 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్లో విజయం సాధిస్తుందని, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అని, గతం 30సం. పైగా బిజెపిలో కొనసాగుతున్న ఈయన గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను మద్యం ఇసుక మాఫియా అరికట్టాలంటే కూటమి గెలవాలని కూటమి అభ్యర్థిగా నన్ను ప్రజలు గెలిపించాలని కోరారు.

# పెరిగిన నిత్యవసర ధరలతో ప్రజలు ఎలా బ్రతికేది

**– జ్యోతుల లక్ష్మీదేవి**

**అక్షర విజేత, గోకవరం:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు ఎన్నడూ చూడని విధంగా కొత్త కొత్త పన్నులు పుట్టుకొచ్చాయని, దానికి తోడు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు ఎవరూ ఈ వైసీపీ ప్రభుత్వంలో బ్రతకలేక ఇబ్బందులకు గురయ్యారని గోకవరం మండలం ఇటుకాయలపల్లి గ్రామంలో నిర్వహించిన టిడిపి ప్రచార కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయిన జ్యోతుల నెహ్రూను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని జ్యోతుల లక్ష్మి దేవి ఆమె తనయుడు అనీష్ నెహ్రూ ఇంటింటికీ తిరుగుతూ ఓటును అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు గుదిబండలా మారాడని, సామాన్యులు హడలెత్తిపోయే విధంగా పన్నుల భారం మోపి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఆమె అన్నారు. కందిపప్పు, చింతపండు, మంచి నూనె ఇలా ప్రతీ వస్తువుపై పన్ను వేసి సామాన్య ప్రజలపై అధిక భారాన్ని మోపిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆమె తెలియజేశారు. వైసిపి పాలనలో



చెత్త పై కూడా పన్ను వేసి ప్రజల వద్ద నుంచి ఈ విధంగా కూడా డబ్బులు వసూలు చేయొచ్చని కొత్తరకం విధానాన్ని తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆమె అన్నారు. ఇచ్చింది గోరంత దోచుకున్నది కొండంత్తని ప్రజలకు అర్థమైందని ఇక జగన్మోహన్ రెడ్డి ఇంటికేనని ఆమె తెలిపారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టోని ప్రజలకు వివరిస్తూ వారి యొక్క కష్టసుఖాలు తెలుసుకుంటూ ఆమె ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# జనసేన భీమవరం పట్టణ సమావేశం విజయవంతం....!

**– సభలో పాల్గొన్న ఉమ్మి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు, యం.పీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ...**








**అక్షర విజేత, భీమవరం:**
ఆదివారం ఉదయం మల్టీప్లెక్స్ఏ.ఎస్.ఆర్ కళ్యాణ మండపం నందు జనసేన టిడిపి బిజెపి పార్టీల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భీమవరం పట్టణ సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి సభా అధ్యక్షులుగా పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్ వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులుకోటికలపూడి గోవిందరావు,తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు తోట సీతారామలక్ష్మి,బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనారాయణ పాల్గొన్నారు.గోవిందరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అందరితో ఓటు వేయించాలి ఉమ్మడిఅభ్యర్థులనుగెలిపించాలని అయన కోరారు. తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రానున్నది ఉమ్మడి ప్రభుత్వమే అని మనకు ముందు మంచి రోజులు వస్తాయని అవిడ తెలిపారు. ఉమ్మడి అభ్యర్థులు అంజిబాబు, బిజెపి వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరినీ ఓటువేయాలనిఅభ్యర్థించారు . ఈ కార్యక్రమంలో నాయకులు పులపర్తి ప్రశాంత్ , వెంద్ర శ్రీనివాస్ , ఇర్రింకి సూర్యారావు,ఇందుకూరి రామలింగరాజు, బండి రమేష్, వబిలిసెట్టి రామక్రిష్ణ , కామన రామకృష్ణా ,పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి, పత్తి హరి, మాజీ కౌన్సిలర్స్ తాతరజు, మగాపు ప్రసాద్ , వానపల్లి.సూరిబాబు ,నాయకులు చెల్లబోయిన. సుబ్బారావు, కటికాల పల్లారావు, ఏద్దు ఏసుపాధం, నౌషాద్, పామర్తి వెంకట్రామయ్య , హైజాక్ బాబు మరియుజనసేన,తెలుగుదేశం ,బీజేపీనాయకులు ,కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద యెత్తున పాల్గొన్నారు.అనంతరం గోవిందరావు ,అంజిబాబు సమక్షంలో 38,18,14 వార్డుల నుంచి హైమావతి తుమ్మడి బాలాజీ కనకరాజు తదితరులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# శ్రీశైలంలో కన్నుల పండుగగా ఉగాది మహోత్సవములు








**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల మహాక్షేత్రం ఉగాది మహోత్సవాలు సందర్భముగా రెండవరోజైన ఆదివారం శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక్యపూజలు జరిపించబడ్డాయి.ఉదయం గం.8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్ఠానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి. అదేవిధంగా అమ్మవారియాగశాలలో చండీహోమంజరిపించబడ్డాయి. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. జపానుష్ఠానములు జరిపించబడ్డాయి. కైలాసవాహనసేవ ఈ ఉత్సవాలలో భాగంగానే సాయంకాలం స్వామిఅమ్మవార్లకు కైలాసవాహ సేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను కైలాసవాహన సేవపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడింది. కైలాసవాహనంపై అధిరోహించిన స్వామిఅమ్మవార్లను దర్శించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని, సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.



### మహాదుర్గ అలంకారం

శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి మహాదుర్గ అలంకారం గ్రామోత్సవం నిర్వహించటం జరిగింది. అష్టభుజాలు గల ఈ దేవి శంఖం, చక్రం, గద, పద్మం, త్రిశూలం, ఖడ్గం మొదలైన వాటిని ధరించి దర్శనం ఇచ్చారు. గ్రామోత్సవంలో శంఖం, ఢమరుకం, జే గంట, కొమ్ము వాయిద్యం, కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెటచిందు, కర్ణాటక జాంజ్, కర్ణాటక డోలు విన్యాసాలు, జానపదడోలు, నందికోలు సేవ మొదలైనవి ఏర్పాటు చేయటం జరిగింది.

## ప్రయాణికుడికి క్షమాపణ చెప్పిన ఎయిర్ ఇండియా




విమానంలో తనకు విరిగిన కుర్చీ కేటాయించారంటూ ఓ ప్రయాణికుడు ఎయిరిండియా కంపెనీపై ట్విట్టర్లో ఆగ్రహం వ్యక్తం చేశాడు. తాను ఈ నెల 4న ఢిల్లీ నుంచి బెంగళూరుకు వెళ్లానని, విండో సీటు కోసం రూ.1000 అదనంగా చెల్లించానని సదరు వ్యక్తి తెలిపాడు. అయితే తనకు విరిగిన కుర్చీ కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్ట్పై ఎయిర్ ఇండియా స్పందించి క్షమాపణలు చెప్పింది. తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

## బైడెన్‌కు నెలలో రూ.750 కోట్లు.. ట్రంప్‌కు ఒక్కరోజే రూ.420 కోట్లు



రాబోయే అధ్యక్ష ఎన్నికల కోసం బైడెన్, ట్రంప్ ప్రచార బృందాలు పోటాపోటీగా విరాళాలు సేకరిస్తున్నాయి. మార్చిలో 90 మిలియన్ డాలర్లకు(రూ.750కోట్లు) పైగా విరాళాలను సమీకరించినట్లు బైడెన్ ఎన్నికల ప్రచార కమిటీ వెల్లడించింది. ఓటర్ల మద్దతు కూడగట్టేందుకూ వీటిని వినియోగిస్తున్నట్లు పేర్కొంది. ఇక శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఒక్కరోజే 50.5 మిలియన్ డాలర్లు(రూ.420 కోట్లు) సమీకరించినట్లు ట్రంప్ ప్రచార బృందం ప్రకటించింది.

## చైనా దుందుడుకు వైఖరికి కళ్లెం



దక్షిణ చైనా సముద్రంలో చైనా దుందుడుకు వైఖరికి కళ్లెం వేసేందుకు అమెరికా, ఫిలిప్పీన్స్, జపాన్, ఆస్ట్రేలియా తాజాగా సంయుక్త విన్యాసాలు ప్రారంభించాయి.
అయితే వాటికి పోటీగా చైనా కూడా వెంటనే అదే సముద్రంలో విన్యాసాల్ని ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. తమ నేవీ, వైమానిక దళాలు ఇందులో పాల్గొన్నాయని బీజింగ్ స్పష్టం చేసింది. దక్షిణ చైనా సముద్రం మొత్తం తమదేనని చైనా వాదిస్తున్న సంగతి తెలిసిందే.

## ముదిగుబ్బలో ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ




ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో ముదిగుబ్బలో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు అలవర్చుకొని జబ్బుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# హవ్వ... ఈనాడు దినపత్రికకు బెదిరింపు లేఖనా?



- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి రూపొందించిన అధికారుల జాబితా గురించి ప్రశ్నించిన ఈనాడు
- మీకు బాధ్యత లేదా?, ఈసీ అంటే గౌరవం లేదా??, అసలు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో తెలుసా అంటూ ఈనాడు ను ప్రశ్నించిన సీఎస్
- అసలు అధికారుల జాబితా రూపొందించాల్సిన అవసరం మీకేంటి?
- సీనియర్ అధికారుల జాబితాను ఎన్నికల సంఘానికి నివేదిస్తే, వారే ఎవర్ని ఎక్కడ నియమించాలో అక్కడ నియమిస్తారు
- నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు

**అక్షరవిజేత,భీమవరం:**
ఈనాడు దినపత్రికకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి బెదిరింపు లేఖ రాయడం విడ్డూరంగా ఉందని నరసాపురం ఎంపీ, తెదేపా నాయకుడు రఘురామకృష్ణంరాజు విమర్శించారు. మీకు బాధ్యత లేదా?, ఎన్నికల సంఘం అంటే గౌరవం లేదా?, అసలు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో తెలుసునా? అని ఈనాడు దినపత్రికకు రాసిన బెదిరింపు లేఖలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రశ్నించారన్నారు. తాము తయారు చేసిన అధికారుల జాబితా నచ్చకపోతే, మళ్లీ మరొక జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం ఆదేశిస్తే, రూపొందించి పంపుతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారన్నారు . అసలు అధికారుల జాబితాను రూపొందించి పంపాల్సిన అవసరం మీకేంటండని?, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఉద్దేశించి రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు. ఎన్నికల సంఘానికి సీనియర్ అధికారుల జాబితాను అందజేస్తే సరిపోతుంది కదా అంటూ నిలదీశారు. ఎన్నికల సంఘం అధికారులే సొంతంగా ఒక సర్వేను చేయించుకొని ఎవర్ని ఎక్కడ నియమించాలో, అక్కడ నియమిస్తారన్నారు. ఆదివారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... కడప జిల్లాకు చెందిన ఇద్దరు అధికారులైనా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి , డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి లు ఎన్నికల సంఘానికి అధికారుల జాబితాను ఒకటి రూపొందించి ఇచ్చారన్నారు.అందులో ఇప్పటి వరకు పోస్టింగ్ లేని ఓ ఐపీఎస్ అధికారిని జాబితాలో చేర్చి, అదే స్థానం కోసం ఎస్సై, సీఐ స్థాయి నుంచి ఐపీఎస్ అధికారిగా పదోన్నతి పొందిన మరో ఇద్దరు అధికారుల పేర్లను పొందుపరిచారని తెలిపారు. సీనియారిటీ ప్రకారం తాము ముందే నిర్ణయించుకున్న ఐపీఎస్ అధికారి పేరు ఎంపిక అయ్యేవిధంగా జాగ్రత్తపడ్డారని తెలిపారు . అయితే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపి లు కలిసి రూపొందించిన ఐ పీ ఎస్ అధికారుల జాబితాలోని లోపాలను ఎత్తిచూపుతూ, తెలుగువారి అభిమాన పత్రిక ఈనాడు దినపత్రిక అద్భుతమైన ఆర్టికల్ ప్రచురించిందన్నారు . ప్రజల తరఫున వార్తలు రాయాల్సిన అవసరం ఉందని, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి దినపత్రికలకు ఉన్నదని, కాబట్టి వాళ్ళు ప్రశ్నిస్తున్నారు. ఈనాడు దినపత్రిక ప్రచురించిన ఆర్టికల్ తో అధికారులకు మనోక్లేశాన్ని అనుభవిస్తున్నారని, ఏదైతే పతాక శీర్షికలో ఆర్టికల్ రాశారో... అదే చోట క్షమాపణలు చెబుతూ మరొక ఆర్టికల్ ను ప్రచురించకపోతే, కోర్టును ఆశ్రయించి పరువు నష్టం దావా వేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తన బెదిరింపు లేఖ హెచ్చరించారని రఘురామ కృష్ణంరాజు వివరించారు.

ఒక దినపత్రికకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయి వ్యక్తి బెదిరింపు లేఖ రాయడాన్ని ప్రజాస్వామ్యమని అంటారా?, లేకపోతే రెడ్డి స్వామ్యమని అంటారా?? అని రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. హైదరాబాదులో 70 శాతం మంది నా మిత్రులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. రెడ్లు, నిజమైన రెడ్లు అంటే నాకెంతో గౌరవం. నేను మాట్లాడేది కొద్ది మంది అధికారుల గురించి, జగన్మోహన్ రెడ్డి చెప్పాడని, సోషల్ మీడియాలో చెత్తంతా రాసే నీచుల గురించని వివరించారు. నన్ను పచ్చి బూతులు తిట్టిన వారిని మాత్రమే నేను విమర్శిస్తున్నానని తెలిపారు. నేను ఎంతో గౌరవించే కులం రెడ్డి సామాజిక వర్గమని, కొంతమంది రెడ్డి కానీ వారు కూడా తమకు తాము రెడ్లుగా చెప్పుకుంటూ చలామణి అవుతున్నారన్నారు. అటువంటి వారిని నేను గౌరవించను. సమాజంలోని అన్ని కులాలు గొప్పవే. ఎవరి కులం గురించి వారు గౌరవంగా చెప్పుకోవచ్చు. వేరే కులం పేరు చెప్పుకొని, గౌరవింపబడాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ఇది ఎవరిని ఉద్దేశించి అంటున్నానో వారికి తెలిస్తే చాలని, అందరికీ తెలియాల్సిన అవసరం లేదన్నారు. ఈనాడు దినపత్రికకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాసిన బెదిరింపు లేఖకు, ఆయన ఉడత ఊపులకు ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరన్నారు. కోర్టుకు వెళ్లి పరువు నష్టం దావా వేసుకుంటే,వేసుకోవచ్చునని సవాల్ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేసింది ముమ్మాటికి తప్పే... అందులో ఎటువంటి సందేహం లేదు. నిజాన్ని నిర్భయంగా రాసే ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికల వెంట జనం ఉన్నారన్న ఆయన, సాక్షి దినపత్రిక వెంట సుంతలు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికార గెజిట్ గా ముద్రపడిన సాక్షి వెంట సుంతలే ఉన్నారని పునరుద్ఘాటించారు. విజ్ఞులైన ప్రజలు ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికల వెంట ఉన్నారన్న ఆయన, ఏ కేసు పెట్టుకుంటారో పెట్టుకోవాలని సవాల్ చేశారు.

## కార్యవర్గ సభ్యుడికి లేఖ రాసే అధికారం ఎక్కడిది?

ఐపీఎస్ అధికారుల సంఘం అధ్యక్షులుగా నిజాయితీపరుడైన అధికారి ద్వారకా తిరుమల రావు, కార్యదర్శిగా మంచి అధికారి ఆర్కే మీనా లు ఉన్నారని రఘురామకృష్ణంరాజు తెలిపారు. అటువంటి అధికారులు ఉండగా, కార్యవర్గ సభ్యుడనని పేర్కొంటూ క్రాంతి రానా తాత ఎన్నికల సంఘానికి లేఖ రాయడం వల్ల ప్రయోజనం శూన్యమని అన్నారు. ఆ లేఖను మడత పెట్టుకొని, పక్కన పడేయాల్సిందేనన్నారు. అవినీతిపరులంటే డబ్బు కోసం అర్రులు చాచే వారే కాదని, పైనున్న రాజకీయ నాయకుల ప్రాపకం కోసం, కొంతమంది అధికారులు అంట కాగుతుంటారని, అటువంటి వారు కూడా అవినీతిపరులైన అధికారుల కిందే లెక్కే నని విమర్శించారు. ఐపీఎస్ అధికారుల సంఘం తరపున కార్యవర్గ సభ్యుడైన క్రాంతి రానా తాత ఎన్నికల సంఘానికి ఒక లేఖ రాయగా, దానిపై రవీంద్రబాబు అనే మరో ఐపీఎస్ అధికారి సంతకం చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. రవీంద్ర బాబు గురించి ఎవరికీ తెలియదని ప్రశ్నించిన ఆయన, ఎమ్మెల్సీ అనంత బాబు తన వద్ద పనిచేసే దళిత డ్రైవర్ ను చంపి శవాన్ని పార్సెల్ చేస్తే, తాత్సారాన్ని చేసిన మహా ఘనుడు ఇదే రవీంద్రబాబని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తి ని ఏమి అనకూడదని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐపీఎస్ అధికారులు జాషువా, హన్ను రాజన్, ఏమి చేశారో తెలియదా అని ప్రశ్నించిన రఘురామకృష్ణంరాజు, మిగిలిన ఐపీఎస్ అధికారుల అధికార దుర్వినియోగం గురించి కూడా ప్రస్తావించారు. కర్నూలులో కడప ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సిబిఐ అధికారులు వచ్చినప్పుడు, ఆయన్ని అరెస్టు చేయకుండా, వారికి సహాయ నిరాకరణ చేసిన అధికారులు ఎవరో తెలియదా అంటూ నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధించడం రాష్ట్ర పోలీసు అధికారులకు పరిపాటిగా మారిందని మండిపడ్డారు. ఎవరు ప్రశ్నించిన, ప్రశ్నించకపోయినా ప్రజల తరఫున ప్రశ్నించడానికి ఈనాడు, ఆంధ్ర జ్యోతి దినపత్రికలు ఉన్నాయని, వారితో పాటు నేను ఉన్నానని గుర్తు చేశారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలంటూ హెచ్చరించారు. ఎన్నికల సంఘం ఇటీవల ఆరుగురు ఐపీఎస్ అధికారులను, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల సంఘానికి ఎవరో ఫిర్యాదు చేస్తే, గుడ్డిగా విధుల్లో నుంచి తప్పించదని అన్నారు. ఎన్నికల సంఘం కూడా ప్రత్యేకంగా నివేదికలను తెప్పించుకొని, వారి ట్రాక్ రికార్డు పరిశీలించిన తర్వాతే విధుల్లో నుంచి తప్పిస్తుందన్నారు.

## పోలీసు అధికారుల అరాచకాలు ఎన్నెన్నో...

రాష్ట్రంలో కొంతమంది పోలీసు అధికారులు చేసిన అరాచకాలు ఎన్నో ఉన్నాయని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఐపీఎస్ అధికారిగా కొనసాగుతున్నామని ఎవరిని పడితే వారిని బాద వచ్చుననే భ్రమలో పోలీసు అధికారులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో పోలీసు అధికారులు చేసిన అరాచకాల గురించి ప్రస్తావిస్తూ, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు పైల్స్ ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన్ని రక్తస్రావం జరుగుతున్న ఎనిమిది వందల కిలోమీటర్లు ప్రయాణం చేయించారన్నారు. అప్పుడు ఎక్కడకు పోయింది పోలీసు దాతృత్వం అని ప్రశ్నించారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను చేతులు వెనక్కి విరిచి కట్టి, నడిరోడ్డు మీద చితక బాదారని గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్ ను హింసించిన ఏ ఒక్కరిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అసలు పోలీసులకు ఇతరుల వంటిపై చేయి చేసుకునే హక్కే లేదని, ఎవరైనా అలా హక్కు ఉందని అంటే వారిని వెంటనే విధుల్లో నుంచి డిస్మిస్ చేయిస్తానన్నారు. హెల్మెట్ లేదని ఒకరిని, తోటవల్లూరులో మరొకరిని హింసించారన్నారు. తెదేపా నాయకులు దేవినేని ఉమా తో పాటు, కొల్లు రవీంద్రను కూడా వేధించారని పేర్కొన్నారు. సిట్టింగ్ ఎంపీ నైన నాపై రాజా ద్రోహం కేసు పెడతారా? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ ఖర్చులతో చర్చిలను నిర్మించడం కరెక్ట్ కాదని చెప్పాను. అలాగే, దేవాలయాలను నిర్మించడం కూడా సరికాదని పేర్కొన్నానని గుర్తు చేశారు. ప్రభుత్వం వేరు, మతం వేరని చెబితే, రెండు మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నానని నాపై రాజ ద్రోహం కేసు పెడతారా? అంటూ రఘు రామ కృష్ణంరాజు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కేసులు పెడితే కోర్టుకు అప్ప చెప్పాలి కానీ, లాకప్ లో జైల్లో చంపాలని చూస్తారా అంటూ మండిపడ్డారు. కొందరు పెద్దలు, చంద్రబాబు నాయుడు కృషి వల్ల,దేవుడి దయతో నేను బ్రతికి బయటపడ్డానన్నారు. ఇదే విషయాన్ని చంద్రబాబు నాయుడు కూడా మొన్న సభలో ప్రస్తావించారని గుర్తు చేశారు. ఐపీఎస్ అధికారుల సంఘం తరఫున కార్యవర్గ సభ్యుడి హోదాలో క్రాంతి రానా తాత , ఎన్నికల సంఘానికి లేఖ రాసే అర్హత లేదన్నారు. ఏ అర్హతతో ఆయన లేఖ రాశారో అర్థం కావడం లేదని చెప్పారు. క్రాంతి రానా తాతా రాసిన లేకపై 15 నుంచి 16 అధికారులు సంతకాలు పెట్టినట్లుగా తెలిసిందన్న ఆయన, జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా రాకపోతాడా అన్న ఆశతో పెట్టి ఉంటారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నికైతే మనల్ని పక్కన పెట్టడం ఖాయమని, హెల్ప్ చేసినట్టుగా ఒక ఛాన్స్ తీసుకుందామని సంతకాలు పెట్టి ఉంటారన్నారు. ఐపీఎస్ అధికారుల మనోధైర్యం దెబ్బతినడం ఏమిటో అర్థం కావడం లేదన్న రఘురామకృష్ణంరాజు, ప్రజలు ఏదైనా ఉంటే కోర్టుకు వెళ్లాలని, లేకపోతే తమకు తెలియజేయాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవసరమైతే ఐపీఎస్ అధికారులే కోర్టులకు వెళ్లాలని, ప్రజలెందుకు వెళ్తారని ప్రశ్నించారు . ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించకూడదనే నిబంధన ఏమీ లేదు. ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించకూడదన్న నిబంధన ఏదీ లేదని రఘురామకృష్ణం రాజు స్పష్టం చేశారు. అక్కడ ఉండేది కూడా వ్యక్తులేనని, ఏ వ్యక్తి తప్పులకు అతీతుడు కాదన్న ఆయన, ఆ పోస్టులో ఉన్నంత మాత్రాన పునీతులు కారని చెప్పారు. పౌరులుగా
ప్రతి ఒక్కరినీ ప్రశ్నించే అధికారం మనకు ఉందని, ఎవరినైనా ప్రశ్నించవచ్చునన్నారు. ప్రధానమంత్రిని లోక్ పాల్ కు వెళ్లి ప్రశ్నిస్తున్నారని గుర్తు చేశారు. అందులో తప్పేమీ లేదన్న ఆయన, తప్పు జరిగితే ప్రశ్నించకపోవడం వల్ల ఈ పుట్టకే దండగ అని అన్నారు. చక్కగా ప్రొసీజర్ ను అనుసరించని ప్రభుత్వ అధికారులను ఈనాడు దినపత్రిక, ప్రశ్నిస్తే ఇంత రాద్ధాంతం చేయడం అవసరమా? అని నిలదీశారు.

## జగనన్న మద్యం... వైకుంఠానికి సిద్ధం

జగనన్న మద్యం సేవిస్తే వైకుంఠ యాత్ర కు సిద్ధం కావాల్సిందేనని రఘురామ కృష్ణంరాజు హెచ్చరించారు. జగనన్న మద్యం సేవించి ఆసుపత్రులలో మరణాల సంఖ్య పెరుగుతోందన్నారు. జగన్మోహన్ రెడ్డి అండ్ గ్యాంగ్ ఉత్పత్తి చేస్తున్న మద్యంలో మాదకద్రవ్యాలను కూడా కలుపుతున్నారన్న అభియోగాలు వినిపిస్తున్నాయన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, మరో రెండు రెండు నెలల పాటు జగన్మోహన్ రెడ్డి మద్యాన్ని సేవించకుండా దూరంగా ఉండాలని కోరారు. బయట ఊరు నుంచి ఈ పనికిమాలిన ప్రభుత్వం మద్యం కూడా తెచ్చుకొని ఇవ్వడం లేదని, ఇక్కడి మద్యవే తాగి చావాలి అన్నట్లుగా వ్యవహరిస్తోందన్నారు. ఇటువంటి దిక్కుమాలిన ప్రభుత్వం మరో రెండు నెలల వ్యవధిలో అధికారంలో నుంచి దిగిపోవడం ఖాయమని, జూన్ 4వ తేదీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్నికవుతారన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్నికైన తరువాత ఐదు, ఆరు రోజుల వ్యవధిలో ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలను చేపట్టిన అనంతరం, ఈ చెత్త మద్యాన్ని జగన్మోహన్ రెడ్డి కంపెనీ లే వెనక్కి తీసుకుంటాయని చెప్పారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసే కంపెనీలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్న ఆయన, మద్యాన్ని తాగమని తాను చెప్పడం లేదన్నారు. కాకపోతే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యాన్ని మోతాదులో సేవిస్తే, ఎక్కువ రోజులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నాసిరకమైన మద్యాన్ని కొద్దిగా సేవించిన ప్రాణపాయం తప్పదని హెచ్చరించారు. ఈ రెండు నెలల్లో తప్పక తాగాల్సిన పరిస్థితి వస్తే, 30 ఎం ఎల్ మద్యాన్ని మాత్రమే సేవించాలని సూచించిన రఘురామకృష్ణం రాజు, మరో రెండు నెలల పాటు మద్యం తాగకుండా మద్యపాన ప్రియులు ఓపిక పట్టాలని కోరారు. మీరు ఆరోగ్యంగా ఉండాలన్న, ఆనందంగా జీవించాలన్న బాబు మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. జాబు కావాలంటే బాబు రావాలి అనేది పాత నినాదమే అయినప్పటికీ, ఇప్పటికీ అది ఆచరణ యోగ్యమేనని తెలిపారు . ఇప్పుడు మద్యపాన చావులు ఆగాలంటే, చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలన్నారు.

## ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాలలో కూటమిదే విజయం

ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాలలో గత ఎన్నికల్లో ఆల్మోస్ట్ వైకాపా 100% విజయాన్ని సాధించగా, ఇప్పుడు అదే నియోజకవర్గాలలో తెదేపా నేతృత్వంలోని కూటమి మూడవ వంతు స్థానాలను కైవసం చేసుకోబోతుందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి వచ్చేస్తున్నాడని, ప్రజల మనసు మారిందని కొన్ని దొంగ సర్వేలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజల మనసు మారింది లేదని, జగన్మోహన్ రెడ్డి వచ్చేది లేదన్నారు. పీపుల్స్ పల్స్ అనే సర్వే సంస్థ ఎస్సీ నియోజకవర్గాలలో సర్వే నిర్వహించగా 29 స్థానాలకు గాను 22 స్థానాలలో టీడీపీ కూటమినే విజయం సాధిస్తుందని తేలిందన్నారు. ఎస్టీ నియోజకవర్గాలలోను దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొందన్నారు . ఎస్ సి, ఎస్టీ నియోజకవర్గాలలో ఈ పరిస్థితి నెలకొందంటే వైకాపా ఎత్తిపోక మరిమవుతుందన్నారు. కూటమి అభ్యర్థుల ఎంపికలో కొన్ని భేదాభిప్రాయాలు ఉన్న మాట నిజమే నన్న ఆయన, వాటిని సరి చేసుకుంటామని తెలిపారు . గత 20 నుంచి 25 రోజులుగా కూటమి నుంచి వేరొక అభ్యర్థికి సీటు కేటాయించినప్పుడు, కూటమిని నమ్మడానికి వీలు లేదని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందన్నారు. లక్షలాదిమంది ప్రజలు బాధపడ్డారని చెప్పారు. ఈ సంఘటనను పాలకపక్షం తనకు అనుకూలంగా వాడు కుందని చెప్పారు. మొన్ననే నేను తెదేపాలో చేరాను. పార్టీ నిర్ణయం మేరకు నడుచుకుంటాను. కచ్చితంగా కూటమి తరపున నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలను చేపడుతారన్నారు. ఇందులో ఎటువంటి సందేహం అక్కరకు లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి తప్పుడు సర్వేలను విశ్వసించాల్సిన పని లేదని, ఇదే విషయాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక కొత్త పలుకులో రాధాకృష్ణ చక్కగా విశ్లేషించారన్నారు.

## సిద్ధం సభలకు 20వేల మంది సిద్ధం

రాయలసీమ జిల్లాలలో ఎక్కడ సిద్ధం సభలు జరిగిన తరలించడానికి 20వేల మందిని జగన్మోహన్ రెడ్డి సిద్ధం చేశారని రఘురామకృష్ణం రాజు తెలిపారు. సర్కస్ కంపెనీ తరహాలో, ఈ 20వేల మందిని ఎక్కడ సభలు జరిగినా తరలిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి మీటింగ్లకు వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ను వ్యక్తిగతంగా నేను అభిమానిస్తాను. గొప్ప వ్యక్తి పై సినిమాలు తీయమని నేను చెప్పాను. లేకపోతే వెధవ అయిన వారిలోను కొన్ని మంచి గుణాలు ఉంటాయి. అంతేగాని పనికిమాలిన వ్యక్తిత్వం కలిగిన వారి గురించి సినిమా తీస్తే ఎవరు చూడరని చెప్పాను. రెండవ షో కూడా ఫుల్ కాదని చెప్పిన నా మాట ఆయన వినలేదు. రెండవ షో ఫుల్ అయితే నా మీసం తీసుకుంటానని సవాల్ చేశాను, నాకు ఆ అవసరం రాలేదు. రెండవ షో కాదు కదా... మొదటి షోనే ఫుల్ కాలేదు. శపథం పేరిట రూపొందించిన సినిమా థియేటర్లలో విడుదల చేయలేదు . బలవంతంగా నెట్లో ఆ సినిమాను విడుదల చేశారు. పోస్టర్ల కయ్యే మైదా ఖర్చు కూడా తిరిగి రాదని భావించి, ఈ నిర్ణయం తీసుకొని ఉంటారు. ఈ సినిమా ఫెయిల్ ను బట్టి, వైకాపా సక్సెస్ ఏమిటో అర్థం అయిందని రఘు రామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవిత గాధ ఆధారంగా రూపొందించిన యాత్ర సక్సెస్ కాగా, జగన్మోహన్ రెడ్డి బయోపిక్ గా రూపొందించిన యాత్ర 2 డిజాస్టర్ గా మిగిలింది. దీనితో ప్రజలు జగన్మోహన్ రెడ్డి అదృష్టాన్ని ముందే డిసైడ్ చేశారన్నారు. మీ భవిష్యత్తు, సర్వేల భవిష్యత్తు ముందే తేలిపోయిందన్నారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇకపై ఇటువంటి పనికిమాలిన సినిమాలు తీయనని నిర్ణయించుకోవడం అభినందనీయం అన్నారు. సాక్షి దినపత్రికలో రఘురామకృష్ణం రాజు ఒక రాజకీయ దళారీ అని నీతిమాలిన రాతలు రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను రాజకీయ దళారీ నైతే, మొదటి లిస్టులోనే నా పేరు ఉండి ఉండేది కదా అని ప్రశ్నించారు. ఇటువంటి పనికిమాలిన, చెత్త రాతలు రాసే ఆ సాక్షి యాజమాన్యం, డర్టీ ఎడిటర్ ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. నోటికొచ్చినట్లు వార్తలు రాస్తే సహించేది లేదు డాఫర్ నా కొడకా అంటూ హెచ్చరించారు.

# టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా గురువు ప్రాధాన్యత ఎన్నటికీ తగ్గదు....!






**అక్షరవిజేత ,భీమవరం:**
సాంకేతిక ప్రగతి ఎంత పెరిగిన గురువు చెప్పే విద్య ప్రాధాన్యత మాత్రం నేటికీ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని హైదరాబాదులోని గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం హెడ్ డాక్టర్ వి విజయరామరాజు అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల తో రెండు రోజులు పాటు నిర్వహించే అపూర్వ 24 వర్క్ షాప్ శనివారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ట్రిబుల్ ఈ ఈ విభాగం హెడ్ డాక్టర్ బి ఆర్ కే వర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ ప్రధానంగా సాంకేతిక విద్యలో విద్యార్థికి మెలుకువలు నేర్పటం గాని, సంబంధిత సబ్జెక్టులో విద్యార్థి ఆలోచనలకు మరింత నైపుణ్యం అందించేందుకు గురువు ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. ప్రధానంగా సాంకేతిక విద్యారంగంలో ప్రాజెక్టులు చేపట్టినప్పుడు వాటిపై విద్యార్థి అనుమానాలు గురువు మాత్రమే నివృత్తి చేయగలరని ఆయన నొక్కి చెప్పారు. సాంకేతికత పెరిగినందున గురువు అవసరం లేదనే భావన ప్రతి ఒక్కరు విరమించుకోవాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న దాన్ని సామాన్యుడికి చేరవేసే బాధ్యత కోరు గ్రూప్ ఇంజనీర్లు దేనని స్పష్టం చేశారు. ఈ రంగాల్లో విద్యార్థులు మరింత నైపుణ్యం సంపాదించుకొని పరిశోధనల వైపు కూడా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, ట్రిబుల్ ఈ ఈ విభాగం హెడ్ డాక్టర్ బి ఆర్ కే వర్మ, సీనియర్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ్రమ విద్యాసంస్థల మధ్య మరింత అనుబంధం పెంచేందుకు దేశ విదేశాలలో ఉన్నత స్థానంలో ఉన్న తమ పూర్వ విద్యార్థుల అనుభవాలను ప్రస్తుత విద్యార్థులకు అందించేందుకు అపూర్వ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.అలుమిని కోఆర్డినేటర్ ఎం అనిల్, ఈఈఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి హరీష్ కుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రిబుల్ఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన ట్రిబుల్ ఈఈ ఈ క్రానికల్ ను ముఖ్యఅతిథి విజయరామరాజు విడుదల చేశారు. ( ఫోటో రైట్ అప్: 1. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న హైదరాబాదులోని గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ట్రిబుల్ ఈ విభాగం హెడ్ డాక్టర్ వి విజయరామరాజు. 2. ట్రిబుల్ ఈ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన క్రానికల్ ఆవిష్కరిస్తున్న విజయరామరాజు. అలుమిని వర్క్ షాప్ కు హాజరైన విద్యార్థిని విద్యార్థులు.

అక్షర విజేత

సోమవారం, ఏప్రిల్ 08, 2024

# కొండపల్లి లో ఆర్యవైశ్య సంఘం వారితో ఆత్మీయ సమావేశం

**అక్షర విజేత మైలవరం నియోజకవర్గం ప్రతినిధి**



మైలవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులతో శనివారం కొండపల్లి లో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ ని ఆర్యవైశ్య సంఘం వారు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నిజాయితీ, ఆయన మంచి వ్యక్తిత్వం, సంపూర్ణ మద్దతు తెలియజేశారు. వసంత ని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ మహాకూటమి విజయం సాధిస్తుందన్నారు. అందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. అభివృద్ధితో కూడిన పేదల సంక్షేమం వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అమరావతిని సర్వనాశనం చేయడం వల్ల ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాతోనే సంక్షేమ పాలన సాధ్యం: వైకాపా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి చౌడేశ్వరి



**అక్షర విజేత,రెంటచింతల:**

వైకాపాతోనే సంక్షేమ పాలన సాధ్యమని రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన నాయకుడు జగనన్న ఒక్కరే అని, తిరిగి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్సీపీ పల్నాడు జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి దాసరి చౌడేశ్వరి అన్నారు. ఆదివారం వైకాపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నుంచి జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న ఆమె తన నియామకానికి సంబంధించి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వై ఎస్ జగన్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తనదైన మార్క్ చాటుకున్నారన్నారు. తండ్రి ఆశయాలు సాధించే దిశగా జనరంజక పాలన చేస్తూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తూప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ముఖ్యంగా వైద్య,విద్య,వ్యవసాయ,మహిళా సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తూ వారికి భరోసా ఇస్తున్నారన్నారు. ఇటీవల వైఎస్సార్ చేయూత, వైయస్సార్ ఈబీసీ నేస్తం పథకాల ద్వారా మహిళల అకౌంట్లోకి డబ్బులు వేసి వారి కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పించి మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి జగన్ పెద్దపీట వేశారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైకాపాను మళ్ళీ గెలిపించి జగనన్న సంక్షేమ పాలనను కొనసాగించుకుందామని ప్రజలను కోరారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి,తుమ్మా ఇన్నారెడ్డి,బొంకూరి తిరుపతిరావు, మద్దిరాల కృష్ణారెడ్డి, ఏరువ భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, దేగల సంసోను తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిఅంకెం.సీతారామ్ ఏపీబహుజనజేఏసీ దళిత నాయకులతో భేటీ....!

**అక్షరవిజేత భీమవరం :**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగాఎన్నికైన సందర్భంగా భీమవరం ఏపీ బహుజన్ జేఏసీ ఫౌండర్ & కన్వీనర్ తాళ్ళూరి. మధు మరియు స్టేట్ ప్రెసిడెంట్ కోన జోసెఫ్ భీమవరం ఏపీ బహుజన్ జేఏసీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా తాళ్ళూరి .మధు ఏపీబహుజన జేఏసీ కమిటీ తరపున అంకెం. సీతారామ్ కు అభినందనలు తెలియజేశారు. అనంతరం భీమవరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతారామ్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భీమవరం లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ కన్వీనర్ ఈది. రవికుమార్ మహిళా మోనటరింగ్ అధ్యక్షులు పాలవెల్లి మంగ జిల్లా జనరల్ సెక్రటరీ గరికిముక్కు. మేరీ ఆలీసా సత్యాల శాంతకుమారి ముఖ్య సలహాదారు పిల్లా. శ్రీను విప్పర్తి సత్యవేణి కాళ్ల మండల కన్వీనర్ బోడిగడ్డ యెహెూనవ, చింతాడ రవికుమార్ కిరణ్ జొన్నల వజ్రం తానేటి రవికుమార్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు( జె ఎస్ ఆర్) రాష్ట్ర అధికార ప్రతినిధి సోడాదాసి గంగయ్య పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి. రవివర్మ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంఠ ముత్యం విజయకుమార్ పాకెర్ల. బాబ్జి కూరెళ్ళ .సాయి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.



# పాయకరావుపేట ఇందిర కోలనీలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారం

**అక్షరవిజేత,పాయకరావుపేట.**



పాయకరావుపేట పట్టణంలోని ఇందిర కోలనీ 76, 77 వ బూత్‌లో ఆదివారం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను సమక్షంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, ఎస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి, లెక్కల గోవింద నాయుడు, దంతులూరి నాగు, వీశం మహేష్, చిరుకూరి పేర్రాజు, వేములపూడి అప్పారావు, కసింకోట సత్తిబాబు, రాజాన ఆది, పెదిరెడ్డి పండు, బోడపాటి శ్రీను, ఎమ్మెలి దుర్గాప్రసాద్, పిన్నింటి సూరిబాబు, రత్న కుమార్, యల్లపు సతీష్, నెలపర్తి నాగు, దొంగల శ్రీనివాస్ , గంపల చినరాజు, సూరా సుబ్రహ్మణ్యం, బందుల కనకరాజు, వరసాల మురళి, సలికె వెంకట రమణ, భీమిరెడ్డి బాబ్జి, పల్లా ప్రసాద్, తాటిపాక లోవరాజు, ఆచంట దొర, బిఎస్ నారాయణ, శివలంక నాగమల్లి, కర్రి బాబూరావు, కువల కుమార్, రత్నకుమార్, జల్లి విజయ్ కుమార్ , చల్లపల్లి రమేష్, కుంచె ప్రసాద్, వి శ్రీను, పి వీరబాబు, శివాజీ, జొన్నకూటి సన్ కుమార్, నాగిరెడ్డి చందు, కుంచె ప్రసాద్ , వరహాలు బాబు, కువల కుమార్, సూరిబాబు, వీరబాబు వాంపల్లి నూకరాజు, మోషేబి బందుల, ఇల్లపు లోవ శివ కృష్ణ, రాయవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన భీమవరం ఆటో యూనియన్ నాయకులు

**అక్షరవిజేత,భీమవరం:**

పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి అన్నివర్గాల వారూ జనసేనలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని భీమవరం నియోజకవర్గం జనసేన, టిడిపి, బిజెపిల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఈరోజు భీమవరం పట్టణంలోని ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు సుమారు 60 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ పులపర్తి రామాంజనేయులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనంకోసం పనిచేసే జనసేన పార్టీలో చేరేందుకు తామంతా పార్టీలో చేరామని అంజిబాబుని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకుంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి అంజిబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ యువశక్తి కలిగిన పార్టీ అన్నారు. ఆటోడ్రైవర్ లు అందరికీ ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని, ప్రతీ ఆటో డ్రైవర్ కి సొంత ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి వబిలిశెట్టి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి బండి రమేష్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవీంద్రనాథ్ ఠాగూర్, మాజీ కౌన్సిలర్లు వానపల్లి సూరిబాబు, మాగాపు ప్రసాద్, నాయకులు రామాయణం శ్రీనివాస్ , ఆకుల శ్రీనివాస్, కాళి కమల శేఖర్, ఉండవల్లి శ్రీనివాస్, సామన శేషగిరి, దారపు రెడ్డి త్రివిక్రమ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి హ్యాక్తాన్ పోటీ విజేత ఎస్ ఆర్ కె ఆర్....!



**అక్షరవిజేత, భీమవరం:**

జాతీయస్థాయిలో భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి హ్యాక్తాన్ పోటీలలో భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి పదివేల రూపాయల నగదు బహుమతి అందుకున్నారు. ఈ నెల ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు బూట్ క్యాంప్, శుక్ర శనివారాలలో జాతీయస్థాయి'హేక్తాన్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థుల బృందం చెవి ఇయర్ ఫోన్స రెండు గంటల దాటిన తర్వాత ఆటోమేటిక్ గా అవి పని చేయటం ఆగిపోయే విధానాన్ని రూపొందించారు. అందులో మూడవ సంవత్సరం ఈఈఈ విభాగం విద్యార్థులు ఎండూరి మహేంద్ర, టిడిఎస్ఎస్ వై అయ్యప్ప కుమార్, మంగళంపల్లి గోపి శ్రీనివాస్, ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థి అందే రాజేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కొందరు ఇయర్ ఫోన్లో చెవిలో పెట్టుకొని రాత్రులు నిద్రపోతుంటారని దాని వలన వైరస్ వచ్చి చెవి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పలు పరిశోధనలలో వెల్లడైందన్నారు. దీనిని అధిగమించే విధంగా తమ నూతన పరిశోధన ఉపయోగపడుతుందని విద్యార్థులు చెప్పారు. అదేవిధంగా ద్వితీయ బహుమతి కూడా ఎస్ ఆర్ కే విద్యార్థులు అందుకొని ఆరువేల నగదు బహుమతి అందుకున్నారు, మూడవ బహుమతి సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు దక్కింది వీరికి నాలుగు వేల రూపాయల నగదు బహుమతి అందించారు. నాలుగో బహుమతి ఎస్ ఆర్ కె ఆర్ కు దక్కగా, ఐదో బహుమతి తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ విద్యార్థులకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ హేక్తాన్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో మంచి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో ని మంచి ప్రాజెక్టులను కూడా విద్యార్థులు భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి వాటిని ఫైనలియర్ ప్రాజెక్టుగా రూపొందించి వాటికి వాస్తవ రూపం అందించగలిగితే మంచి స్టార్టర్లు కూడా ప్రారంభించవచ్చునని ఆయన విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభకు దర్పణం గా హేక్తాన్ పోటీలు నిలుస్తాయన్నారు. ప్రతి విద్యార్థి హేక్తాన్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటితే భవిష్యత్తులో మంచి విజయాలు అందుకోగలరని పేర్కొన్నారు. ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు బ్రెయినో విజన్ ఆధ్వర్యంలో జరిగిన బూట్ క్యాంప్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు ఆ సంస్థ ఉచితంగా ఇంటెర్న్షిప్ సౌకర్యం కూడా కల్పించిందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి పలు ఇంజనీరింగ్ కళాశాలలో నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థి బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు వెల్లడించారు. కార్యక్రమం కోఆర్డినేటర్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ హేమలత, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే కిషోర్ రాజు, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.(ఫోటో రైట్ అప్: హ్యాక్తాన్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు).

# సిఎఎను ఇప్పుడెందుకు అమలు చేస్తున్నారో చెప్పాలి

న్యూఢిల్లీ : దేశంలో పేదలు–ముస్లింలు లేకుండా చేయడమే బిజెపి లక్ష్యమని... సిఎఎను ఇప్పుడెందుకు అమలు చేస్తున్నారో చెప్పాలని పౌరసత్వ సవరణ చట్టం పై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎఎను ఎన్‌పిఆర్, ఎన్‌ఆర్‌సిలతో కలిపి చూడాలని అప్పుడే దాన్ని సరిగ్గా అర్థం చేసుకోగలమన్నారు. లోక్‌సభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడిన తీరు ఇప్పుడు రాజ్‌నాథ్ సింగ్ కామెంట్స్.. సిఎఎ పై కేంద్రం తీరు ఏంటో స్పష్టంగా తెలిసిపోతుందని చెప్పారు. ఈ దేశంలో పేదలు, దళితులు, మైనారిటీలు, ముస్లింలకు చోటు లేకుండా చేయడమే సిఎఎ, ఎన్‌పిఆర్, ఎన్‌ఆర్‌సి లక్ష్యమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక, ఎన్నికలు రాగానే సిఎఎ నిబంధనలు వస్తాయని బిజెపి పై ధ్వజమెత్తారు. పౌరసత్వ సవరణ చట్టంపై తమకు అభ్యంతరాలున్నాయని, మతం ఆధారంగా కాకుండా హింసకు గురైన వారికి ఆశ్రయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి అసదుద్దీన్ సూచించారు. ఈ సిఎఎ నిబంధనలను గత ఐదేళ్లుగా ఎందుకు పెండింగ్‌లో పెట్టారని ప్రశ్నించారు. సిఎఎ ఇప్పుడు ఎందుకు అమలు చేస్తున్నారో మోడీ సర్కార్ చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లింలే లక్ష్యంగా సిఎఎ, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్ తెచ్చారని అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు.

# జనసేన పార్టీలో చేరిన తోట నగేష్

**అక్షరవిజేత పాయకరావుపేట.**



ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ఆదివారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో తోట నగేష్ కు పార్టీ కండువా వేసి పార్టీలో నికి సాదరంగా ఆహ్వానించారు.

# ఢిల్లీ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసినప్పటికీ..ఆయన తిహాడ్ జైలు నుంచే పాలన సాగిస్తున్నారు. ఆయన రాజీనామా చేయాల్సివస్తే తర్వాత సీఎం ఎవరనే దానిపై ఇంతవరకు స్పష్టత రాలేదు. తాజాగా ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. సునీతా కేజ్రీవాల్ తనను తాను ఢిల్లీ సీఎం మెసేంజర్‌గా చెప్తుంటారని సౌరభ్ మీడియాతో అన్నారు. "కేజ్రీవాల్ పంపే సందేశాలను ఆమె వినిపిస్తున్నారు. అదంతా పార్టీ కార్యకర్తలు, మా మద్దతుదారులపై గొప్ప సానుకూల ప్రభావం చూపుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీని ఐక్యంగా ఉంచేందుకు ఆమె బెస్ట్ పర్సన్" అని వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పార్టీ తరఫున ప్రచారం చేస్తారా? అని అడగ్గా.."అదే జరిగితే మేం చాలా సంతోషిస్తాం. పాల్గొనాలా..? వద్దా..? అనేది ఆమె వ్యక్తిగత నిర్ణయం" అని పేర్కొన్నారు. అరెస్టు తర్వాత ఈడీ కస్టడీ, తిహాడ్ జైలు నుంచి కేజ్రీవాల్ పంపే సందేశాలను ఇప్పటివరకు సునీత పలుమార్లు వినిపించారు. వాటిద్వారా ప్రజలకు ఆయన ఆలోచనలను తెలియజేస్తున్నారు. ఇదిలాఉంటే.. ముఖ్యమంత్రి పదవికి సునీతతో పాటు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్ పేర్లు కూడా వినిపించాయి. ఈ క్రమంలోనే మద్యం కేసులో అరెస్టయిన మరో ఆప్ నేత సంజయ్ సింగ్ బెయిల్‌పై బయటకు వచ్చారు. వచ్చీ రాగానే కేజ్రీవాల్ నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులతో మాట్లాడారు. సీనియర్ నేతల అరెస్టుల నేపథ్యంలో ఆయన పాత్ర కూడా కీలకంగా మారింది.

# మోదీ నిరాశపరిస్తే..

**– గడ్కరీ సహాయం చేశారు:**



సిమ్లా: భారీ వర్షాలతో అతలాకుతలమైన తమ రాష్ట్రానికి ప్రధాని మోదీ నుంచి ఆశించిన సహాయం అందలేదని హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ ప్రతిభా సింగ్ అన్నారు. అయితే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మాత్రం తమను ఆదుకున్నారని, రాష్ట్రంలో జాతీయ రహదారులకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించారని చెప్పారు."వర్షాకాలంలో హిమాచల్ ప్రదేశ్ భారీ ప్రకృతి విపత్తును ఎదుర్కొంది. ఆ సమయంలో కేంద్రం నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం ఏమీ అందలేదు. అప్పుడు నేను ప్రధాని మోదీని కలిశాను. ఆర్థిక సహాయం చేయాలని అభ్యర్థించాను.

ఇప్పటికే మీ ముఖ్యమంత్రి భేటీ అయ్యారని, సాధ్యమైనంత వరకు సహాయం అందుతుందని చెప్పారు. ఆ మేరకు ప్రకటన వస్తుందని ఆశించాను. కానీ నిరాశే ఎదురైంది. కానీ ఆ సమయంలో గడ్కరీ గొప్ప సహకారం అందించారు" అని సింగ్ అన్నారు. ఎన్నికల సమయంలో ఈ అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. ప్రతిభాసింగ్ .. హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ సతీమణి. ఈమె ప్రస్తుతం మండి లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్థానం నుంచి కంగనా రనౌత్‌ను భాజపా బరిలో దింపింది. ఇదిలాఉంటే.. కొద్దిరోజుల క్రితం హిమాచల్ రాష్ట్ర రాజకీయాల్లో సంక్షోభ పరిస్థితులు తలెత్తాయి.
అప్పుడు ఆమె భాజపా పనితీరును కొనియాడిన సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ సూచనలతో ఆ పార్టీ చురుగ్గా పని చేస్తోందని వ్యాఖ్యానించారు.

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com